సాక్షి 24|7

కృష్ణాజిల్లా

బుధవారం 23-8-2017



బ్యాంక్ బంద్

బ్యాంకుల ప్రయివేటీకరణ, ఇతర సంస్కరణలను వ్యతిరేకిస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యాన జిల్లాలో బ్యాంక్ ఉద్యోగులు మంగళవారం బంద్ పాటించారు. ఇందులో భాగంగా విజయవాడ గాంధీ నగర్ ఎస్‌బీఐ ఎదుట ఉద్యోగులు నిరసన తెలియజేస్తున్న చిత్రమిది.

7లో

యూపీలో పోలీసుల వేట

- నగల కార్ఖానా దోపిడీ కేసులో ముగ్గురు కీలక దొంగల కోసం గాలింపు
- పోలీసుల అదుపులో ఇద్దరు ?

2లో

డోర్ డెలివరీ





సాధారణంగా మద్యం కావాలంటే షాపులు లేదా బార్లకు వెళ్లాలి. గ్రామీణ ప్రాంతాల్లో అయితే బెల్ట్ షాపులు ఉంటాయి. కానీ, రాజధాని ప్రాంతంలో మాత్రం ఫోన్ చేస్తే చాలు... నిమిషాల వ్యవధిలోనే మద్యం వచ్చేస్తుంది. ఇప్పటి వరకు ఆన్‌లైన్ వ్యాపార సంస్థలు కొన్ని వస్తువులు, ప్రముఖ హోటళ్లు ఆహార పదార్థాలను మాత్రమే డోర్ డెలివరీ చేసేవి. తాజాగా రాజధాని ప్రాంత మద్యం వ్యాపారులు కూడా డోర్ డెలివరీ ఇస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటు చేసుకుని ఫోన్ ద్వారా ఆర్డర్ వచ్చిన వెంటనే గుట్టు చప్పుడు కాకుండా మద్యం సరఫరా చేస్తున్నారు.

- ఫోన్ చేస్తే మద్యం సరఫరా
- జోరుగా సంచార అమ్మకాలు
- ఎక్కడికైనా నిమిషాల్లోనే బైక్‌ల ద్వారా అందజేత
- ఇదీ జిల్లాలో మద్యం వ్యాపారుల కొత్త ఎత్తుగడ

2లో



పల్లె కళ..

జానపదం.. అంటే జనపదం... పల్లె జనం పాడుకునే పదం. అటువంటి గ్రామీణ భారతం గొప్పదనాన్ని కళ్లకు కట్టినట్లు తన ప్రదర్శన ద్వారా వివరిస్తున్న అంబికా.

16లో



కార్మిక గర్జన

సెప్టెంబర్ 15వ తేదీలోపు జీఓ నంబర్ 279 రద్దు చేయాలని, మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ ఎంప్లాయీస్, వర్కర్స్ జేఏసీ ఆధ్వర్యాన విజయవాడలో మంగళవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ధర్నా చౌక్‌లో సభ జరిగింది. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే సెప్టెంబర్ 15వ తేదీ తర్వాత నిరవధిక సమ్మె చేపడతామని జేఏసీ నాయకులు ప్రకటించారు.

- మెయిన్‌లో

దుర్గగుడి పనుల పరిశీలనకు త్రిసభ్య కమిటీ!

- దేవాదాయ శాఖ పీఎస్‌ను కలిసిన పాలక మండలి సభ్యులు
- ఆలయ అధికారుల తీరుపై ఫిర్యాదు

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ) : దుర్గగుడిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకునేందుకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మన్మోహన్‌సింగ్ పేర్కొన్నారు. వెలగపూడిలోని సచివాలయంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో దుర్గగుడి పాలక మండలి సభ్యులు, ఈఓ సూర్యకుమారి మంగళవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. దర్శనం టికెట్ల ధరల తగ్గింపు, భక్తుల వసతి కల్పన, ప్రసాదాలు, ఆలయంలో జరుగుతున్న పనుల గురించి చర్చించారు. పలు విషయాల గురించి పాలకమండలి చైర్మన్ గౌరంగ బాబు, సభ్యులు వివరించారు. రూ.9 కోట్లతో సీవీ రెడ్డి చారిటీస్ స్థలంలో నిర్మిస్తున్న వసతిగృహాల ఫొటోలను చూపించి, షెడ్డు రూపంలో కాటేజీలు నిర్మించడం వల్ల దేవస్థానానికి ఆదాయం వచ్చే అవకాశం లేదని చెప్పారు. గొల్లపూడిలోని దేవస్థానానికి చెందిన భూమిలో గోశాల ఏర్పాటుపై కూడా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. నగరానికి కూతవేటు దూరంలో ఉన్న దేవస్థాన భూమిలో భక్తులకు వసతి కల్పించేలా కాటేజీలను నిర్మిస్తే దేవస్థానానికి ఆదాయం వచ్చే అవకాశం ఉందని వివరించారు. అంతరాలయం టికెట్ ధరను రూ.300 నుంచి రూ.150కి తగ్గించాలని కోరారు. టికెట్ ధర తగ్గించడం వల్ల దేవస్థానానికి ఆదాయం పెరుగుతుందని, తగ్గదని తెలిపారు. అమ్మవారికి నివేదనగా సమర్పించే చక్కెర పొంగలి ప్రసాదం విక్రయాలను నిలిపివేయడంతో భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. అధికారుల వైఖరిపై కూడా సభ్యులు ఫిర్యాదు చేశారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ దుర్గగుడిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలనకు కమిటీ నియమిస్తామని చెప్పారు. పాలకమండలి సభ్యులు యాది సాంబశివరావు, పద్మశేఖర్, బడేటి ధర్మారావుతోపాటు 11 మంది పాల్గొన్నారు.

ఆహ్లాదకరంగా పార్కు అభివృద్ధి

విజయవాడ సెంట్రల్ : స్థానిక బందరు రోడ్డులోని రాఘవయ్య పార్కులో రూ.30 లక్షలతో అభివృద్ధి చేసిన వాటర్ ఫౌంటెన్, సెల్ఫీ పాయింట్, ఎల్ఈడీ లైటింగ్‌ను మంగళవారం రాత్రి మేయర్ కోనేరు శ్రీధర్, కమిషనర్ జె.నివాస్ ప్రారంభించారు. కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, ఏడీహెచ్ ప్రదీప్‌కుమార్, ఈఈ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


సెల్ఫీ దిగుతున్న మేయర్, కమిషనర్

డోర్ డెలివరీ

- మద్యం వ్యాపారుల కొత్త ఎత్తుగడ..
- ఫోన్ చేస్తే మద్యం సరఫరా

సాక్షి, అమరావతిబ్యూరో :

ఒకవైపు ఇళ్ల మధ్య మద్యం షాపులు వద్దు... బెల్ట్ షాపులు తొలగించండి.. అని మహిళలు ఆందోళనలు చేస్తుండటం.. మరోవైపు బెల్ట్ షాపులు తొలగిస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేయడంతో వ్యాపారులు సరికొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. ఏకంగా ఇళ్ల ముంగిటకే మద్యం సరఫరా చేసేలా పథకం రూపొందించారు. తద్వారా తమ ఆదాయం ఏమాత్రం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రాజధాని ప్రాంతంలోని కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 695 మద్యం దుకాణాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతోపాటు నూతన మద్యం పాలసీ వల్ల జాతీయ, రాష్ట్ర రహదారుల వెంబడి ఉండే మద్యం దుకాణాలను నివాసాల మధ్య ఏర్పాటు చేశారు. అయితే, ప్రజల అభ్యంతరాలు, ఆందోళనల కారణంగా మద్యం దుకాణాల ఏర్పాటు విషయంలోనే గందరగోళం నెలకొంది. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. అదే సమయంలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ ప్లీనరీలో తాము అధికారంలోకి వస్తే మద్య నిషేధం ఏ విధంగా అమలు చేస్తామనే విషయంపై స్పష్టమైన ప్రకటన చేశారు. దీంతో ప్రభుత్వంలో చలనం వచ్చింది. బెల్ట్ షాపుల నివారణకు ఆదేశించింది. ఈ క్రమంలో నిన్న, మొన్నటి వరకు బెల్టు దుకాణాలు లేవని బుకాయిస్తున్న అధికారులు సైతం రంగంలోకి దిగారు. మూడు వేలకు పైగా బెల్టు దుకాణదారులను బైండోవర్ చేశారు. అయినా బెల్టు షాపులు కొనసాగుతూనే ఉన్నాయి. కొందరు బెల్ట్ షాపుల స్థానంలో సంచార మద్యం దుకాణాలను నడుపుతున్నారు. ఇందుకు మద్యం సిండికేట్లు పూర్తిగా సహకారం అందిస్తున్నట్లు సమాచారం.

ఆదాయమే లక్ష్యంగా...

రాజధాని ప్రాంతంలో మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడటం ఆనవాయితీగా వస్తోంది. ఎక్కువ షాపులను సిండికేట్ సభ్యులే దక్కించుకునేవారు. కొత్తవారు వ్యాపారంలోకి వచ్చినా... నయానో, భయానో తమ దారిలోకి తెచ్చుకునేవారు. ప్రభుత్వ పెద్దలతోపాటు ఎక్సైజ్, పోలీసు శాఖలకు మామూళ్లు ఇచ్చుకుంటూ నిబంధనలు అతిక్రమించేవారు. బెల్టు దుకాణాలతో ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారించి రెండు చేతులా సంపాదించేవారు. ప్రస్తుతం ప్రభుత్వం బెల్ట్ షాపులను తొలగిస్తామని చెబుతుండటం, ఎక్సైజ్ పోలీసులు అక్కడక్కడా దాడులు చేస్తుండటంతో మద్యం సిండికేట్ సభ్యులు తమ వ్యాపార పంథా మార్చుకున్నారు. వ్యాపారం పెంచుకునేందుకు ఇళ్ల ముంగిటకే మద్యం సరఫరా చేయాలని నిర్ణయించుకున్నారు.

ప్రత్యేక దళం ఏర్పాటు...

దాదాపు ప్రతి మద్యం షాపు, బెల్ట్ దుకాణం పరిధిలో ప్రత్యేకంగా ఒక దళాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మద్యం అవసరమైనవారు ఈ దళ సభ్యులతోపాటు షాపు యజమానికి ఫోన్ చేసిన వెంటనే మోటారు సైకిళ్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఈ వ్యాపారంలో అధికార పార్టీ నేతలు కీలక పాత్ర పోషిస్తుండటంతో స్థానిక పోలీసులకు తెలిసినా... ఫిర్యాదులు రావడం లేదని పట్టించుకోవడం లేదు.

వాహనాలు సీజ్ చేసినా...

ఇటీవల ఎక్సైజ్ శాఖ అధికారులకు సంచార మద్యం విక్రయాల గురించి తెలియడంతో పలు వాహనాలను సీజ్ చేశారు. ముఖ్యంగా నందిగామ ప్రాంతంలో సంచార మద్యం విక్రయాలు సాగిస్తున్న ఒక ఆటో, పలు ద్విచక్ర వాహనాలను కూడా ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. అయినా వ్యాపారుల్లో మార్పు రాలేదు. ప్రత్యేక బృందాలతో నిర్ణీత సమయానికి మద్యం సరఫరా చేస్తూనే ఉన్నారు. ఇళ్ల ముంగిటకే మద్యం వస్తుండటంతో మందుబాబులు సైతం ఖుషీగా ఉంటున్నారు.

లేబుళ్లు లేకుండానే...

సంచార మద్యం సరఫరా దళాల సభ్యులను ఇటీవల అధికారులు పట్టుకున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన దుకాణాలు తెలియకుండా ఉండేందుకు వ్యాపారులు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా మద్యం సీసాలపై లేబుళ్లు తొలగిస్తున్నారు. ఒకవేళ ఎక్కడైనా లేబుళ్ల లేని మద్యం విక్రయిస్తుండగా, అధికారులు పట్టుకున్నప్పటికీ... వెంటనే అధికార పార్టీ నేతలు రంగంలోకి దిగుతున్నారు. దీంతో నామమాత్రపు కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంచార మద్యం సరఫరా విషయాన్ని ఎక్సైజ్ శాఖ ఏసీ సత్యప్రసాద్ వద్ద 'సాక్షి' ప్రస్తావించగా... ఈ విషయం తమ దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



నందిగామ ప్రాంతంలో మద్యం తరలిస్తుండగా సీజ్ చేసిన వాహనాలు, మద్యం డెలివరీ ఇచ్చేందుకు వెళుతున్న వ్యక్తి

యూపీలో బెజవాడ పోలీసుల వేట

- నగల కార్ఖానా దోపిడీ కేసులో ముగ్గురు కీలక దొంగల కోసం గాలింపు
- పోలీసుల అదుపులో ఇద్దరు దొంగలు?

సాక్షి, అమరావతిబ్యూరో :

సంచలనం సృష్టించిన విజయవాడ బీసెంట్ రోడ్డు సమీపంలోని కార్ఖానా దోపిడీ కేసు దర్యాప్తు రెండో అంకం ముగింపు దశకు చేరుతోంది. సవాల్‌గా మారిన ముగ్గురు కీలక దొంగల కోసం యూపీలో నగర పోలీసులు వేట కొనసాగిస్తున్నారు. ఆ రాష్ట్ర పోలీసులతో కలిసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారని సమాచారం. విజయవాడలోని నగల కార్ఖానాలో జూలై 11వ తేదీ రాత్రి అంతర్రాష్ట్ర దోపిడీ ముఠా దోపిడీకి పాల్పడింది. ఐదు కిలోలకు పైగా బంగారాన్ని దోచుకుపోయింది. ఈ కేసును నగర పోలీసులు విజయవంతంగా రెండు వారాల్లోనే ఛేదించారు. ఏడుగురు దొంగలను అరెస్టు చేయడంతోపాటు 4.25కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఈ దోపిడీకి సూత్రధారులైన కీలక నిందితులు ముగ్గురు మాత్రం పోలీసులకు చిక్కలేదు.

ఆ ముగ్గురి కోసం...

కీలక నిందితులైన ఉత్తరప్రదేశ్(యూపీ)కి చెందిన కరణ్‌దీప్ సింగ్, పంకజ్ సింగ్, రామ్‌లఖన్ సింగ్‌లను అరెస్టు చేయడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఇప్పటికే అరెస్టు చేసిన ఏడుగురి నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఆ ముగ్గురు ఉత్తరప్రదేశ్‌లోని జాన్‌పూర్, బలియా, రాజ్‌పూర్ ప్రాంతాల్లో ఉంటారని తెలుసుకున్నారు. ఆ ప్రాంతాల్లో ఈ ముగ్గురు పేరుమోసిన దోపిడీ దొంగలుగా గుర్తించారు. వారి ముఠాలో పది మందికిపైగా పేరు మోసిన దొంగలు ఉన్నారని, ఇతర రాష్ట్రాల్లోని స్థానికుల సహకారంతో భారీ దోపిడీలకు పాల్పడుతుంటారని తెలుసుకున్నారు. ఒక రాష్ట్రంలో అడుగు పెట్టారంటే మూడు, నాలుగు భారీ దొంగతనాలు చేస్తారనే వివరాలు సేకరించారు. మన రాష్ట్రంలో కూడా విజయవాడ నగల కార్ఖానా దోపిడీ కంటే కొన్ని రోజుల ముందు రాజమండ్రిలో ఇదే తరహాలో దోపిడీకి పాల్పడ్డారు. ఆ ముఠా వరుస దోపిడీలతో ఉత్తరప్రదేశ్ పోలీసులకు కూడా సవాల్‌గా మారింది. వారిపై ఆ రాష్ట్ర పోలీసులు ఇప్పటికే రూ.2.50లక్షల రివార్డు కూడా ప్రకటించారు.

పోలీసుల అదుపులో ఇద్దరు...!?

కరణ్‌దీప్ సింగ్, పంకజ్ సింగ్, రామ్‌లఖన్ సింగ్ కోసం విజయవాడ పోలీసులు కొన్ని రోజులుగా యూపీలో మకాం వేశారు. మొదటి ఓ పోలీసు బృందం కొన్ని రోజులపాటు ఆయా ప్రాంతాల్లో దర్యాప్తు చేసి పక్కా సమాచారం సేకరించింది. దొంగల వద్ద 3.50 కిలోల వరకు బంగారం ఉందని కూడా తెలుసుకుంది. అది విజయవాడ నగల కార్ఖానా కేసుతోపాటు మరికొన్ని దోపిడీలకు సంబంధించిన బంగారమని భావిస్తున్నారు. అనంతరం విజయవాడ నుంచి మరో పోలీసు బృందం యూపీ వెళ్లింది. ఆ రాష్ట్ర పోలీసులను సమన్వయం చేసుకుంటూ దర్యాప్తు ముమ్మరం చేసింది. విశ్వసనీయ సమాచారం మేరకు యూపీ–నేపాల్ సరిహద్దుల్లో పోలీసులు ఆ ముగ్గురిలో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారని తెలిసింది. వారిని విచారించి మొత్తం ఈ అంతర్రాష్ట్ర దోపిడీ ముఠా ఆట కట్టించాలని భావిస్తున్నట్లు సమాచారం. కేవలం నగల కార్ఖానా కేసు వరకే పరిమితం కాకుండా ఆ ముఠా పాల్పడ్డ ఇతర దోపిడీ కేసులను కూడా ఛేదించాలని యూపీ పోలీసులు భావిస్తున్నారు. అలాంటి దోపిడీ ముఠాలు ఇంకా ఎన్ని ఉన్నాయి, వాటితో సంబంధాలు ఉన్నవారి గురించి ఆరా తీస్తున్నారు. పెండింగులో ఉన్న కేసులను విజయవంతంగా పూర్తి చేసేలా దర్యాప్తును ముమ్మరం చేశారు. మిగిలిన ఒక్క దొంగ ఆచూకీ కోసం నేపాల్ సరిహద్దు గ్రామాల్లో పోలీసు బృందాలు గాలింపు వేగవంతం చేసినట్లు తెలిసింది. త్వరలోనే నగల కార్ఖానా కేసును విజయవంతంగా ముగిస్తామని పోలీసులు భావిస్తున్నారు.

శిశువు మృతిపై ఆందోళన

మచిలీపట్నం టౌన్ :

వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ శిశువు మృతి చెందాడని బాధిత కుటుంబ సభ్యుల రోదనలతో కలకలరేగింది. 'అనారోగ్యంతో పుట్టిన శిశువుకు వైద్యం చేస్తున్నామంటూ సమయాన్ని వృథా చేశారేతప్ప.. మెరుగైన వైద్యం చేయలేదు.. ప్రాణాపాయం ఉంది.. వైద్యం చేయటం మా వల్ల కాదంటే మా తిప్పలు మేం పడేవారం.. కానీ అలా చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. మా పండంటి మగ శిశువును పొట్టన పెట్టుకున్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

- వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్లే అంటున్న బాధితులు
- ముందే చెప్పామంటున్న వైద్యులు

పెడన పట్టణానికి చెందిన తేజస్థితప్రజ్ఞ సోమవారం ప్రసవానికని జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చేరింది. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఆమె శస్త్రచికిత్స ద్వారా శిశువుకు జన్మనిచ్చారు. శిశువును ఇంక్యుబేటర్‌లో ఉంచారు. అయితే శిశువు మంగళవారం తెల్లవారుజామున 4 గంటల తర్వాత మృతి చెందింది. మృతి చెందిన శిశువును తమకు ఇవ్వకుండా లోపలే ఉంచి జాప్యం చేశారని, శిశువు మృతి చెందినా తమకు చెప్పకుండా తాత్సారం చేశారని, అదేమని అడిగితే శిశువు మృతి చెందిందని చెప్తే మీరు ఎక్కడ భయపడతారోనని చెప్పలేదని వైద్యుడు జయప్రకాష్, సిబ్బంది పేర్కొన్నారని బాధితులు వాపోతున్నారు. వైద్యుడు, సిబ్బంది తీరును తప్పుబట్టారు. బాధితులు సిబ్బందిని ప్రశ్నిస్తున్న సమయంలో ఆస్పత్రి ఫుడ్ కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు కుమారుడు బోసు అడ్డుతగలడాన్ని తప్పుపడుతున్నారు. ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే తమ శిశువు మృతి చెందిందని, ముందే శిశువును అప్పగిస్తే వేరో చోట మెరుగైన వైద్యం చేయించుకునేవారమని వారు పేర్కొంటున్నారు. జరిగిన ఘటనను బాధితులు ఆర్‌ఎంవో డాక్టర్ అల్లాడ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు.


ప్రభుత్వాస్పత్రిలో మృతి చెందిన శిశువు


ఆర్‌ఎంవో శ్రీనివాసరావుకు సంఘటనపై ఫిర్యాదు చేస్తున్న బాధితురాలు

ఇదిలా ఉంటే.. శిశువు గర్భంలో ఉన్నప్పుడే ఇన్ఫెక్షన్ సోకిందని, 24 గంటల పాటు ఇంక్యుబేటర్‌లో పరిశీలనలో ఉంచాల్సిఉంటుందని చెప్పి, తాము సంతకాలు తీసుకున్నామని వైద్యులు, సిబ్బంది చెబుతున్నారు. శిశువుకు వైద్యం అందించినా ఫలితం లేకపోయిందంటున్నారు. దీనిపై ఆర్‌ఎంవో శ్రీనివాసరావు స్పందిస్తూ త్రిసభ్య కమిటీని నియమించి, విచారణ తర్వాత తప్పెవరిదో నిర్ధారించి చర్యలు తీసుకుంటామని 'సాక్షి'కి తెలిపారు.

కానిస్టేబుల్‌ను దుర్భాషలాడిన టీడీపీ నేత

టీడీపీ నేతపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

రెడ్డిగూడెం (మైలవరం) : టీడీపీ నాయకుడు పరుష పదజాలంతో దూషించడంతో మనస్థాపానికి గురైన కానిస్టేబుల్ స్థానిక స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఓబులాపురం గ్రామానికి చెందిన టీడీపీ గ్రామ అధ్యక్షుడు పిడపర్తి పిచ్చిరెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో పని మీద వచ్చి, తన కారును పోలీసు స్టేషన్‌లో పార్కు చేశారు. పోలీసు స్టేషన్‌లో సెంట్రీ కానిస్టేబుల్ హరిబాబు, కారును ఇక్కడ నిలపవద్దని అనడంతో టీడీపీ నాయకుడు పిచ్చిరెడ్డి కోపంతో.. నేను ఎవరో తెలుసా.. మంత్రి గారి మనిషిని.. నా కారును తీసేయమంటావా?.. అంటూ రెచ్చిపోయాడు. దీంతో కానిస్టేబుల్ కారు తీసి బయట పార్కింగ్ చేయాలని అనడంతో అధికార పార్టీ నాయకుడు కానిస్టేబుల్‌ను పరుష పదజాలంతో దూషించాడు. దీంతో కానిస్టేబుల్ పిడపర్తి పిచ్చిరెడ్డి తనను కులం పేరుతో దూషించడమే కాకుండా అవమానించాడని పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న పలువురు టీడీపీ నాయకులు పోలీసు స్టేషన్‌కు చేరుకుని ఎస్‌ఐ సతీష్‌కుమార్ సమక్షంలో రాజీ కుదిర్చే ప్రయత్నం చేశారు. ఈ విషయమై ఎస్‌ఐ సతీష్‌కుమార్‌ను విలేకరులు అడుగగా కానిస్టేబుల్ హరిబాబు, పిచ్చిరెడ్డిపై ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని చెప్పారు. ఫిర్యాదు హెడ్‌కానిస్టేబుల్ పెద్దిరాజు వద్ద ఉందని విచారణ జరిపి కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.


పోలీసు స్టేషన్ ఆవరణలో పార్క్ చేసిన టీడీపీ నేత కారు

ప్రేమ పేరుతో బాలికపై లైంగిక దాడి

జి.కొండూరు (మైలవరం) : ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి కొంత కాలంగా బాలికపై లైంగిక దాడి చేస్తున్న ఘటన జి.కొండూరు మండలంలోని గడ్డమణుగు గ్రామంలో మంగళవారం వెలుగుచూసింది. నూజివీడు సబ్‌డివిజన్ డీఎస్పీ శ్రీనివాసరావు వివరాల మేరకు.. చెర్వుమాధవరం గ్రామానికి చెందిన మంజుల రాజబాబు (18), అదే గ్రామానికి చెందిన బాలికను ప్రేమిస్తున్నానంటూ కొంత కాలంగా ఆమె వెంట పడుతున్నాడు. నమ్మిన బాలిక రాజబాబుతో ప్రేమలో పడింది. ఈ క్రమంలో రాజబాబు బాలికపై పలుమార్లు లైంగికదాడి చేశాడు. ఇటీవల రాజబాబు వేరే అమ్మాయిని పెళ్లి చేసుకునేందుకు సన్నాహాలు చేస్తుండడంతో బాలిక కుటుంబ సభ్యులతో వెళ్లి రాజబాబును నిలదీసింది. రాజబాబు, అతని కుటుంబ సభ్యులు బాలికను కుల వివక్షతో దూషించారు. దిక్కు తోచని స్థితిలో బాలిక తల్లి జి.కొండూరు పోలీసుస్టేషన్‌లో సోమవారం రాత్రి ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ రాజేష్ రాజబాబు, అతని కుటుంబ సభ్యులపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. బాధిత బాలికను వైద్య పరీక్షల కోసం మైలవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సాయం మరిచారు.. బెదిరింపులకు దిగారు

బాధితుడు సబ్బినేని శ్రీనివాస్

గుడివాడ : అంతుచిక్కని రోగంతో బాధపడుతున్న తనకు కారుణ్య మరణానికి అవకాశం కల్పించాలని కోరుతూ గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామానికి చెందిన బాధితుడు సబ్బినేని శ్రీనివాస్ 'సాక్షి' ద్వారా అధికారులను వేడుకున్నాడు. అయితే తనకు అధికారులు సాయం చేయకపోగా.. తనను కొందరు రెవెన్యూ అధికారులు బెదిరిస్తున్నారని బాధితుడు సబ్బినేని శ్రీనివాస్ వాపోయాడు. తనకు కారుణ్యమరణానికి అవకాశం కల్పించాలని కోరుతూ ఈ నెల 17న 'సాక్షి'లో కథనం ప్రచురితమైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో 'నేను రెవెన్యూ శాఖ నుంచి ఫోన్ చేస్తున్నా, మీ విషయం మేం రాసుకున్నాంగా.. పేపర్లుకు ఎక్కితే వస్తాయా..? నీకు ఏమీరాకుండా చేస్తా.. అని మాట్లాడారని బాధితుడు తెలిపారు. తాను మరణానికి అతి చేరువలో తిండి లేకుండా ఉంటే నా విన్నపం పరిష్కరించకుండా బెదిరించడం సరికాదని బాధితుడు వాపోతున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తన సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాడు.

భర్త చేతిలో భార్య హతం

- పోలీసులకు లొంగిపోయిన నిందితుడు
- వివాహేతర సంబంధమే కారణం

ఉరుటూరు (పామర్రు) : వివాహేతర సంబంధం కారణంగా భర్త చేతిలో భార్య హతమైన సంఘటన పామర్రు మండలం ఉరుటూరులో సోమవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన పల్లపోతు జ్యోతి (42), పల్లపోతు సత్యన్నారాయణ భార్యాభర్తలు. వీరికి ఒక కుమార్తె ఉండగా, ఆమెకు వివాహమై వేరే గ్రామంలో ఉంటోంది. పల్లపోతు జ్యోతికి భర్తతో కొన్నేళ్లుగా విభేదాలు తలెత్తడంతో ఒకే ఇంట్లోనే విడివిడిగా ఉంటున్నారు. భార్య వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. సోమవారం మృతురాలి భర్త పొలం నుంచి వచ్చే సరికి భార్య మరో వ్యక్తితో ఉండటం గమనించాడు. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ తలెత్తింది. భర్త సత్యన్నారాయణ ఆవేశంతో ఇటుక రాయితో భార్య తలపై బలంగా మోదాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం సత్యన్నారాయణ పామర్రు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. గుడివాడ డీఎస్పీ మహేష్, ఇన్‌చార్జి సీఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐ బి.అభిమన్యులు సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేశారు. మృతురాలి సోదరుడు జొన్నలగడ్డ నాగార్జున రావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. జ్యోతి మృతదేహాన్ని మంగళవారం పోస్టుమార్టం కోసం గుడివాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.


జ్యోతి మృతదేహం (ఇన్‌సెట్‌లో) ఫైల్ ఫొటో

బాలికపై లైంగికదాడియత్నం కేసులో నిందితుడి అరెస్టు

నందిగామ : బాలికపై లైంగికదాడి యత్నానికి పాల్పడిన వ్యక్తిని నందిగామ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం నిందితుడిని పాత్రికేయుల ఎదుట హాజరుపరిచారు. కేసు వివరాలను స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో) తెలియజేశారు. పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో నివాసముంటున్న ఏడేళ్ల బాలికపై పట్టణానికి చెందిన పారా బాబు అనే వ్యక్తి లైంగికదాడి యత్నం చేశాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఎస్‌ఐలు తులసి రామకృష్ణ, ఏసోబు, సిబ్బంది పాల్గొన్నారు.

కల్తీ నెయ్యి తయారీదారుల అరెస్టు

- 100 లీటర్ల కల్తీ నెయ్యి స్వాధీనం
- ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మధురానగర్ (విజయవాడ సెంట్రల్) : కల్తీ నెయ్యి తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి 100 లీటర్ల కల్తీ నెయ్యిని మంగళవారం సింగ్‌నగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు.. ఆర్‌ఆర్‌పేటలో లక్ష్మి ఘీ కంపెనీలో కల్తీ నెయ్యి తయారు చేస్తున్నారని సింగ్‌నగర్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో సీఐ ఎం.సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎస్‌ఐలు నరేష్‌కుమార్, రామకృష్ణ, ఫణీంద్ర లక్ష్మి ఘీ కంపెనీపై దాడి చేశారు. ఈ దాడిలో కల్తీ నెయ్యిని తయారు చేయిస్తున్న నిర్వాహకులు కొలుసు సుబ్రహ్మణ్యం, గొరిపర్తి శ్రీనివాసరావును అరెస్టు చేసి వారి వద్ద వంద లీటర్ల కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రెండు బైక్‌లు ఢీకొని ఒకరి మృతి

ఇద్దరికి తీవ్ర గాయాలు

కానుకొల్లు (మండవల్లి) : మండలంలోని కానుకొల్లు వద్ద రెండు మోటార్‌బైక్‌లు ఢీకొని ఒక యువకుడు మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన చోటుచేసుకుంది. ఎస్‌ఐ ఎ.మణికుమార్ కథనం మేరకు.. మోటార్‌బైక్‌పై కానుకొల్లుకు చెందిన దువ్వపు మురళి, గోపోతుల సింహాచలం సోమవారం రాత్రి 11 గంటల సమయంలో ముదినేపల్లి నుంచి కానుకొల్లు వస్తున్నారు. అదే సమయంలో కానుకొల్లు నుంచి ముదినేపల్లి వైపు పరసా రాంబాబు బైక్‌పై వెళుతున్నాడు. రెండు వాహనాలు కత్తిపూడి– పామర్రు జాతీయ రహదారిపై కానుకొల్లు సమీపంలో ఢీకొన్నాయి. దీంతో మురళి (22) అక్కడికక్కడే మృతి చెందాడు. సింహాచలం, రాంబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరిని పోలీసులు 108 వాహనంలో చికిత్స కోసం విజయవాడ తరలించారు. పరసా నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మణికుమార్ తెలిపారు.


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మురళి



‘బెల్టు’పై ఆరంభ శూరత్వమేనా?

- మళ్లీ యథేచ్ఛగా అమ్మకాలు
- సంచార షాపులు
- అధికారులపై సిండికేట్ల ఒత్తిడి
- ఎక్కడ చూసినా మందుబాబుల చిందులు

ముదినేపల్లి రూరల్ : మద్యం బెల్టు షాపుల కట్టడికి అధికారులు చేసిన ఆర్భాటం ఆరంభశూరత్వమేనని అభివర్ణిస్తున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు బెల్టు షాపుల ద్వారా జరుగుతున్నాయి. వీటిని ఎత్తివేయాలంటూ మహిళల్లో నిరసనోద్యమాలు వెల్లువెత్తాయి. ఎట్టకేలకు దిగొచ్చిన ప్రభుత్వం బెల్టు షాపులు తొలగించాలంటూ ఆదేశాలు జారీ చేయడంతో ఎక్సైజ్,పోలీస్ అధికారులు రంగంలోకి దిగారు.నియోజకవర్గంలోని దాదాపు 300వరకు ఉన్న బెల్టు షాపులు ఎత్తివేసేలా చర్యలు తీసుకున్నారు.

తగ్గిన స్పీడు

కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో పోలీసులు రంగంలోకి దిగి బెల్టు షాపుల నిర్వాహకులకు కౌన్సెలింగ్ ఇచ్చి వ్యాపారాలు మాన్పించారు. నియోజకవర్గంలోని 29 లైసెన్స్‌డ్ షాపుల పరిధిలో ఒక్క బెల్టు షాపు లేదని సంబంధిత అధికారులు



బెల్టుషాపుల నిర్మూలనకు ఎక్సైజ్,పోలీసుల ప్రచారం(ఫైల్)

గర్వంగా చెబుతున్నా ఆచరణలో ఇందుకు విరుద్ధ పరిస్థితులు కనిపిస్తున్నాయి. అధికారుల్లో ఇంతకు ముందున్న స్పీడు తగ్గిపోవడంతో మద్యం వ్యాపారులు అమ్మకాలు పెంచుకునేందుకు పలు మార్గాలు వెదుకుతున్నట్లు ఆరోపణలొస్తున్నాయి.

సంచార అమ్మకాలు

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్న చందంగా బెల్టుషాపులు కొత్తరూపు సంతరించుకుంటున్నాయి.వీటి నిర్వాహకులు గతంలో స్థిరంగా ఒకేచోట అమ్మకాలు చేసేవారు. ప్రస్తుతం సైకిళ్లపై ఊరిబయట, రహస్య ప్రదేశాల్లో అధిక రేట్లకు మద్యం విక్రయాలు చేస్తున్నారు. సంచార విక్రయాలతో మందుబాబులకు ఊరిబయట ఉండే గుడులు, బడులు, బస్‌షెల్టర్లు ఆశ్రయంగా మారుతున్నాయి.

సిండికేట్ల ఒత్తిడి

మద్యం వ్యాపారులు సిండికేట్లుగా మారిపోయి అక్రమ విక్రయాలకు పరోక్షంగా సహకారమందించాలని ఎక్సైజ్ అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది.ఇందులో భాగంగానే ముందుగా సంచార విక్రయాలు చూసీ చూడనట్లు వదిలివేస్తే తరువాత బెల్టు షాపుల ఏర్పాటుకు మార్గం సుగమమవుతుందనే యోచనలో ఉన్నట్లు చెబుతున్నారు.

చిత్త శుద్ధి లేదు

బెల్టు షాపులు కట్టడి చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం లేదని ప్రస్తుత పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. నిర్వాహకులకు, వీరికి మద్యం సరఫరా చేసే వ్యాపారులకు కఠిన శిక్షలు ఉండేలా చట్టం తెస్తేనేగాని నియంత్రించడం సాధ్యంకాదు.



నిమ్మగడ్డ భిక్షాలు

ఘనంగా చిరంజీవి పుట్టిన రోజు వేడుక



కైకలూరు : ఆంధ్రుల అభిమాన నటుడు మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుక కైకలూరులో మంగళవారం అట్టహాసంగా జరిగింది. చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో కైకలూరు గాంధీబొమ్మ సెంటర్ వద్ద అభిమానులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. చిరంజీవి మరిన్ని సందేశాత్మక చిత్రాలతో అలరించాలని పలువురు కోరారు. చిరంజీవి అభిమానులు నిమ్మల సాయి, పంజా నాగు, కాళ్లపాలెం బుజ్జి, ముచ్చర్ల వంశీ, మెకానిక్ శివ, మానుకొండ రాజేష్, ఏసు పాల్గొన్నారు.

చేపల చెరువుకు 28న వేలం

మండవల్లి : మండవల్లిలోని భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన 12 ఎకరాల 52 సెంట్ల చేపల చెరువుకు 28వతేదీ ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తారని ఎండోమెంట్స్ మేనేజర్ చలసాని శేషగిరిరావు మంగళవారం తెలిపారు.మూడు సంవత్సరాల పాటు లీజు ఉంటుందని తెలిపారు. రూ. 25 వేల ధరావతు చెల్లించి పాటలో పాల్గొనాలని తెలిపారు. దేవస్థానానికి బకాయిలు ఉన్నవారు పాటలో పాల్గొనవద్దన్నారు. హెచ్చు పాటదారుడు మొదటి సంవత్సరం లీజు సెప్టెంబర్ 1వతేదీకి చెల్లించి చెరువులో ప్రవేశించాలన్నారు.

గాంధీ సేవాశ్రమ చేపల చెరువు వేలం

గాంధీసేవాశ్రమకు చెందిన 2 ఎకరాల 61 సెంట్ల చేపల చెరువు బహిరంగ వేలం 28వ తేదీ ఉదయం 12 గంటలకు మల్లేశ్వరాస్వామి దేవస్థానం వద్ద నిర్వహిస్తారని మేనేజర్ సి.హెచ్. శేషగిరిరావు తెలిపారు. ఎండోమెంట్స్ అధికారుల సమక్షంలో పాట జరుగుతుందని తెలిపారు. పాటలో పాల్గొనేవారు రూ. 15 వేలు ధరావతు చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

ముదినేపల్లి రూరల్ : నిరంతరం యోగాప్రక్రియలతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని ఏలూరుకు చెందిన యోగా గురువు కె.రాఘవ అన్నారు. స్థానిక ఎమ్మార్సీ భవన్‌లో మండలంలోని ఉపాధ్యాయులకు మంగళవారం యోగా శిక్షణ నిర్వహించారు. విధి నిర్వహణ లో ఉద్యోగులు ఒత్తిళ్లకు గురికావడం సహజమన్నారు. వీటిని అధిగమించేందుకు యోగాసనాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. వివిధ యోగాసనాలు, వాటి ప్రయోజనాల గురించి వివరించారు.ఎంఈవో బొడ్డు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు యోగా గురువును సత్కరించారు. నేతలు జి.రమేష్, బేతాళ రాజేంద్రప్రసాద్, అబ్దుల్ రఫీ, గాలి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



యోగాగురును సత్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు

నవరత్న పథకాలను ప్రచారం చేయండి

వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డీఎన్నార్



కైకలూరు వెలంపేటలో మాట్లాడుతున్న డీఎన్నార్

కైకలూరు : రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వై.ఎస్.జగన్‌మోహనరెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు, అన్న వస్తున్నాడు కార్యక్రమాలను ఇంటింటికీ ప్రచారం చేయాలని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కైకలూరు వెలంపేట కాలనీ గీతామందిరం వద్ద పార్టీ టౌన్ అధ్యక్షుడు నిమ్మల సాయి అధ్యక్షతన నవరత్నాలపై అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. డీఎన్నార్ మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, పింఛన్ల పెంపు, అమ్మ ఒడి, పేదలందరికీ ఇళ్లు, ఆరోగ్యశ్రీకి పూర్వవైభవం. ఫీజు రీయింబర్సుమెంటు, జలయజ్ఞం, దశల వారీగా మద్య నిషేధం వంటి పథకాలను కార్యకర్తలు ప్రచారం చేయాలని చెప్పారు. పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు పంజా రామారావు, గడ్డం శ్యామలరావు, సోమల శ్యామ్‌సుందర్, జంపన కొండరాజు, ఎస్‌డీ.భాషా, నిమ్మల శ్రీనివాసరావు, దొడ్డి అప్పారావు, చింతల శ్యామలా, సుంకర రామకృష్ణ, వేమిరెడ్డి రమేష్, బోను సుజాత, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్‌ఏఎస్‌పై ఉపాధ్యాయులకు అవగాహన




మండవల్లి : నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై ఉపాధ్యాయులకు మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రైమరీ స్కూల్స్ ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్ జరిగింది. మూడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమం రెండోరోజుకు చేరింది. మండవల్లి, కానుకొల్లు, పుట్లచెరువు కాంప్లెక్స్‌ల పరిధిలో ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎంఈవో కె.రామారావు పాల్గొని మాట్లాడుతూ ఈ సర్వే త్వరలో ప్రారంభిస్తారని తెలిపారు. సర్వేలో 3,6 తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను తనిఖీ చేస్తారన్నారు. తెలుగు చదవడం, రాయడం, దారాళంగా మాట్లాడడం, పరిసరాల విజ్ఞానం అంశాలపై సర్వే జరుగుతుందని తెలిపారు. బుధవారం హైస్కూల్స్ ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్ జరుగుతుందని తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

చింతపాడు(మండవల్లి): చేపల చెరువుల యాజమాన్యాలు నిబంధనలు అతిక్రమించరాదని తహసీల్దార్ పి.మధుసూదనరావు తెలిపారు. మండలంలోని చింతపాడు, దయ్యంపాడు గ్రామాల్లో మీఇంటికి మీభూమి గ్రామసభలు మంగళవారం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా చెరువుల యాజమాన్యం ఏ విధమైన కార్యకలాపాలు చేయకూడదని తెలిపారు. అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. భూముల్లో ఏ విధమైన తప్పొప్పులు జరిగినా గ్రామ సభల్లో అర్జీలు అందించి నివారించుకోవాలని సూచించారు. ఆర్ఐ సి.హెచ్.దుర్గాంజనేయులు, సర్పంచి, వీఆర్వో పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ



కైకలూరు :

వెంకటరమణ	: ఆనందోబ్రహ్మ
విజయలక్ష్మి	: జయజానికి నాయక
మాగంటి	: ఓ రాజు ఓ మంత్రి

ముదినేపల్లి:

పూర్ణిమా థియేటర్	: లై

'అగ్రి' బాధితులను ఆదుకోండి

అసెంబ్లీ సాక్షిగా సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయరేం?



కైకలూరులో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు

కైకలూరు : అగ్రిగోల్ట్ బాధితులకు మార్చి 23న సీఎం చంద్రబాబు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన హామీలు అమలు చేయడానికి ప్రత్యేక కమిటీ నియమించాలని పలువురు బాధితులు డిమాండ్ చేశారు. ఆగస్టు 16 నుంచి సెప్టెంబరు 15 వరకు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్రల పోస్టర్‌ను మంగళవారం కైకలూరులో ఆవిష్కరించారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రాష్ట్ర సమితి పిలుపు మేరకు కైకలూరు బ్రాంచి ఏజెంట్ల సంఘం అధ్యక్షుడు మల్లాది రామచంద్రమూర్తి ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో పలువురు బాధితులు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సంస్థ నుంచి రూ.7,600 కోట్లు రావల్సి ఉందన్నారు. బాధితుల మరణాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. యాజమాన్య కుటుంబాలకు చెందిన బినామీలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. హాయ్‌ల్యాండ్, యారాడి రిసార్ట్, 22వేల ఎకరాల కంపెనీ భూములను ప్రభుత్వమే కొనుగోలు చేసి బాధితులకు చెల్లించాలన్నారు. ప్రధానంగా అగ్రిగోల్ట్ రియల్ ఎస్టేట్ కొనుగోలు చేసిన భూములను సదరు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. సంఘం సెక్రటరి చక్కా జగన్మోహనరావు, పి.రామఅప్పారావు, తుమ్మా రాంబాబు, నిడమోలు కుమారి, అరికెళ్ల సత్యనారాయణ, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

కలిదిండిలో..

కలిదిండిలో భీమవరం బ్రాంచి ఏజెంట్లు పోస్టర్‌ను అవిష్కరించారు. అగ్రిగోల్ట్ బాధితుల చైతన్య యాత్రను అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఏజెంట్లు చక్కా జగన్, ఎ.వి.రాంబాబు, వాయుగుండం రామకృష్ణ, మామిడి సత్యనారాయణ, ఎండూరు బాల పాల్గొన్నారు.

బీసీలు సంఘటితంగా ఎదగాలి

బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గంగునేని



కైకలూరు : విద్య, రాజకీయ, ఆర్థిక రంగాల్లో బీసీలు సంఘటితంగా ఎదగాలని బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గంగునేని వరప్రసాద్ అన్నారు. మండలంలోని పందిరిపల్లిగూడెం, శృంగవరప్పాడు గ్రామాల్లో బీసీ నాయకులతో మంగళవారం సమీక్ష సమావేశాలు నిర్వహించారు. గంగునేని మాట్లాడుతూ కొల్లేటిలంక గ్రామాల్లో త్వరలో బీసీ సంఘం కమిటీలను నియమిస్తామన్నారు. కొల్లేటిలంక గ్రామాల్లో ప్రజలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారన్నారు. కొల్లేరు ఆపరేషన్ ద్వారా నష్టపోయిన రైతులకు ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయాలని కోరారు. బీసీ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బలే చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శి తిరుమల వెంకటేశ్వరరావు, కొల్లేరులంక గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం



ఇంగ్లిపాకలంక(మండవల్లి) : ఎంఆర్ వ్యాక్సిన్‌తో పిల్లల వ్యాధులు దూరం అవుతాయని పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు నగేష్, కృష్ణమోహన్ అన్నారు. మండలంలోని ఇంగ్లిపాకలంక, నందిగామలంక, ఉనికిలి, సింగనపూడి, మూలపేట, మొఖాసాకలవపూడి, గన్నవరం గ్రామాల్లో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. వారు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారులందరికీ ఈ చుక్కలు వేయించాలని సూచించారు. గుండె జబ్బులు తదితర వ్యాధులు దరిజేరవన్నారు. ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మూతపడ్డ వాణిజ్య బ్యాంకులు

ముదినేపల్లి రూరల్ : యునైటెడ్ ఫోరమ్‌ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు మండలంలోని వాణిజ్య బ్యాంకులు మంగళవారం మూతపడ్డాయి. బ్యాంకుల బంద్‌పై ఖాతాదారులకు ముందుగానే సమాచారం ఉండడంతో పెద్దగా ఇబ్బందులు ఎదురు కాలేదు. సమాచారం తెలియని కొద్ది మంది మాత్రం బ్యాంకులకు వచ్చి వెనదిరిగి వెళ్లారు.ముదినేపల్లి ఎస్‌బీఐ, శ్రీహరిపురం ఆంధ్రాబ్యాంక్, పెదగొన్నూరు, పెదతుమ్మిడి ఇండియన్ బ్యాంక్ శాఖలు బంద్ కారణంగా మూతపడ్డాయి. ముదినేపల్లి, అల్లూరు సప్తగిరి గ్రామీణ బ్యాంక్ శాఖలు, కేడీసీసీ బ్యాంక్ శాఖ యధావిధిగా పనిచేయడంతో వీటి ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడలేదు.

కొల్లేటి వాసులను ఆదుకోండి

మండవల్లి : రాష్ట్ర కొల్లేటి సంఘం ఉపాధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వరరావు కొల్లేరు ప్రజల సమస్యలపై కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మండవల్లి, కైకలూరు మండలాలకు చెందిన 12 గ్రామాల ప్రజలకు గ్రామ వికాసం ద్వారా కుటుంబానికి నెలకు రూ.10 వేల ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజావాణి ఫిర్యాదులో కోరారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు

ముదినేపల్లి రూరల్ : వివిధ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని ఎంపీపీ పోసిన కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకళ్యాణి, ఎంపీడీవో కె.మణికుమార్ అన్నారు. ఎస్సీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల రుణాలు పొందడానికి దరఖాస్తు చేసుకున్నవారికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. పార్టీలకతీతంగా అర్హులైన వారినే బ్యాంకు అధికారుల అనుమతితో ఎంపిక చేస్తామన్నారు. మూడురోజులపాటు జరిగే ఈ ఇంటర్వ్యూలలో మొదటిరోజైన మంగళవారం అల్లూరు,బొమ్మినంపాడు, ములకలపల్లి, ఈడేపల్లి, కొరగుంటపాలెం, చిగురుకోట గ్రామాలకు చెందిన వారికి ఇంటర్వ్యూలు జరిపారు.మంగళవారం బ్యాంకులు సమ్మె చేపట్టినా సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌అధికారులు మాత్రం సమ్మెలో పాల్గొనలేదు.దీంతో ఇంటర్వ్యూలు యథావిధిగా జరిగాయి. అల్లూరు,లింగాల సప్తగిరి గ్రామీణ బ్యాంక్ శాఖల మేనేజర్లు రాజశేఖర్ రెడ్డి, కిషోర్ పట్నాయక్, జన్మభూమి కమిటీ సభ్యులు పోసిన పాండురంగారావు, చలసాని జగన్మోహనరావు, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మికుమారి పాల్గొన్నారు.

నేటి గ్రామాలు

మండలంలోని పెదగొన్నూరు, ఊటుకూరు, వణుదుర్రు, దేవపూడి, ప్రొద్దువాక గ్రామాలకు చెందిన వారికి బుధవారం ఉదయం 10గంటలనుంచి, చేవూరు కాకరవాడ, కోమర్రు, సింగరాయపాలెం, శ్రీహరిపురం, వాడవల్లి, వి.రావిగుంట, వడాలి, వైవాక గ్రామాలకు చెందిన వారికి మధ్యాహ్నం 2గంటలనుంచి ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో తెలిపారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం :** రూ.300 దర్శనం టికెట్లు ఈ నెల 28వ తేదీ నుంచి డిసెంబర్ 18వ తేదీ వరకు అందుబాటులో ఉన్నాయి.
- **వసతి గదులు :** అక్టోబర్ 9వ తేదీ నుంచి నవంబర్ వరకు అందుబాటులో ఉన్నాయి.
- **ఆర్జిత సేవలు :** ఈ టికెట్లు సెప్టెంబర్ నెలలో అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకు రావలెను.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం :** రోజూ మధ్యాహ్నం 1.30 గంటలకు – ఒకరికి రూ.200
- **అష్టదళ పాద పద్మారాధన :** ప్రతి మంగళవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.1250
- **సుప్రభాతం :** రోజూ ఉదయం 2.30 గంటలకు – ఒకరికి రూ.120
- **ఊంజల సేవ :** రోజూ మధ్యాహ్నం ఒంటి గంటకు – ఒకరికి రూ.200
- **వసంతోత్సవం :** రోజూ మధ్యాహ్నం 2.30 గంటలకు – ఒకరికి రూ.300
- **నిజపాదదర్శనం :** ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.200
- **విశేషపూజ :** ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – ఒకరికి రూ.600
- **కల్యాణం :** రోజూ మధ్యాహ్నం 12 గంటలకు – జంటకు రూ.1000 తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి. దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు. ఆర్జిత సేవల టికెట్లను 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు :** ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి 3 నుంచి సాయంత్రం 6గంటల రకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు	–3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– 250 ఖాళీ
వసంతోత్సవం	–200 ఖాళీ
ఆర్జిత బ్రహ్మోత్సవం–230 ఖాళీ	

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

నిబంధనలను అతిక్రమిస్తే
కఠిన చర్యలు తప్పవు

ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి



కోనేరుసెంటర్ (మచిలీపట్నం) : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే తీసుకోబోయే చర్యలు కఠినంగా ఉంటాయని ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి హెచ్చరించారు. ఆయన జిల్లాలో నమోదైన పలు కేసులకు సంబంధించి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో వాహనదారులు రోడ్డు భద్రతపై సరైన అవగాహన లేక ప్రమాదాలకు కారకులవుతున్నారని వివరించారు. అనేక మంది మద్యం తాగి వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలు తీస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించే వారిని అదుపులోకి తీసుకునేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలి పారు. ఈ మేరకు మంగళవారం జిల్లాలో ఓవర్‌లోడు, ఓవర్‌స్పీడు, ట్రిబుల్‌రైడింగ్, డ్రంకెన్ డ్రైవ్ తదితర కారణాలతో 606 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. ఈ కేసులకు సంబంధించి రూ.86, 400 జరిమానాలుగా విధించామని పేర్కొన్నారు. డ్రంకెన్ డ్రైవ్‌కు సంబంధించి 51 మందిని కోర్టులో హాజరుపరచగా 12 మంది వాహనదారులకు జరిమానాలతో పాటు ఏడు రోజులు జైలు శిక్షను విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం నిర్వహిస్తారు.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ జరుగుతుంది.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసి వేస్తారు.

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

వీఐపీ డైరీ

- రాష్ట్ర న్యాయ, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం కాకినాడలో ఉంటారు.
- బందరు పార్లమెంట్ సభ్యుడు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు హైదరాబాద్‌లో ఉంటారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ విజయవాడలో ఉంటారు.
- కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, జాయింట్ కలెక్టర్–2 డి.మార్కండేయులు, జెడ్పీ ఇన్‌చార్జి సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ విజయవాడలో ఉంటారు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	95, 103, 114
చికెన్ విత్ స్కిన్	:	184
చికెన్ విత్ స్కిన్‌లెస్	:	194

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు / విజయవాడ వాతావరణం

గరిష్టం కనిష్టం

35.6°/24.8°

35.4°/25.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

- ఉ.06.30 నిరీక్షణ
- ఉ.07.00 న్యూస్ 360
- ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
- ఉ.08.30 ఎలక్షన్ డే
- ఉ.09.30 ఎలక్షన్ డే
- ఉ.10.00 ఎలక్షన్ డే
- ఉ.10.30 ఎలక్షన్ డే
- మ.02.30 ఎలక్షన్ డే
- సా.04.30 ఎలక్షన్ డే
- సా.05.00 స్పీడ్ న్యూస్
- సా.05.30 ఉర్దూ న్యూస్
- రా.07.30 పొలిటికల్ కారిడార్
- రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
- రా.09.00 న్యూస్ 360
- రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
- రా.10.30 స్క్రీన్‌ప్లే
- రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
- ఉ.07.00 అయ్యప్ప దీక్ష
- ఉ.09.30 స్నేహగీతం
- మ.12.00 రగడ
- మ.03.00 నా ఇష్టం
- రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
- ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
- ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
- ఉ.10.30 బిగ్ హీరో 6
- మ.02.25 యాంట్-మ్యాన్
- సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
- ఉ.06.16 ప్యాసింజర్ 57
- ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
- ఉ.11.28 స్టెప్ అప్
- సా.06.55 10,000 బి.సి.
- రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
- ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
- మ.12.45 కృష్ణా కాటేజ్
- మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
- సా.06.55 సింగం
- రా.10.00 విధ్వంసక:ద డెస్ట్రాయర్



మా మూవీస్
- ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
- ఉ.09.00 మాస్
- మ.12.00 జోకర్
- మ.03.00 అల్లరి బుల్లోడు
- సా.05.00 100% లవ్



జీ సినిమా
- ఉ.04.45 క్యోం! హో గయా నా
- ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
- మ.02.45 ఆర్య
- సా.06.05 మేరా బద్లా: రివెంజ్
- రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

మా మద్యం షాపుల జోలికొస్తే..

- బెదిరింపులకు దిగుతున్న టీడీపీ నేతలు
- ఎక్సైజ్ అధికారుల్లో ఆందోళన
- నామమాత్రపు కేసు నమోదు

సాక్షి, అమరావతి బ్యూరో :

అధికార పార్టీ నేతుల బరితెగిస్తున్నారు.. ఇష్టారాజ్యంగా మద్యం విక్రయిస్తున్నారు. కేసులు నమోదు చేస్తే ఎక్సైజ్ అధికారులను బెదిరిస్తున్నారు. దీంతో అధికారులు కేసుల విషయంలో ఆందోళన చెందుతున్నారు.

ఏమి జరిగిదంటే..

ఉంగుటూరు మండలం నందమూరులో ఎన్‌హెచ్‌కే మద్యం దుకాణంలో కల్తీ చేస్తున్నారని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు సమాచారం అందింది. స్పందించిన అధికారులు తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా లూజు విక్రయాలు చేస్తూ అందులోనూ ఖరీదైన మద్యంలో ఛీప్ లిక్కర్ కలిపి కల్తీ (బ్రాండ్ మిక్సింగ్) అమ్ముతున్నారు. అధికారులు గుర్తించి కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిబంధనల మేరకు అధికారులు దుకాణం సీజ్ చేయాల్సి ఉంది. సదరు షాపు యజమాని స్థానిక ప్రజాప్రతినిధి కీలక అనుచరుడు కావడంతో సాధ్యం కాలేదు.


నందమూరులోని ఎన్‌హెచ్‌కే వైన్ షాపు

ప్రజాప్రతినిధి బెదిరించి..

ఎన్‌హెచ్‌కే మద్యం షాపుపై కల్తీ కేసు నమోదు చేసిన విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధి అధికారులపై బెదిరింపులకు దిగాడు. దీంతో ఎక్సైజ్ శాఖ అధికారులు కేసును తారు మారు చేసి చివరకు షాపులో ఉండే నౌకరీకి నౌకరీ నామా ఉన్నా లేనట్లు సృష్టించి కేసు నమోదు చేసి రూ.5 వేల జరిమానా విధించి వదిలేశారు.

ఇటీవల సీజ్ చేసినా..

నందమూరులోని ఎన్‌హెచ్‌కే వైన్ షాపులో ఇటీవల ఇతర షాపుల్లోని మద్యం బాటిళ్లను పెట్టి అమ్మకాలు చేస్తూ అధి కారులకు పట్టుబట్టడంతో కేసు నమోదు చేసి షాపు సీజ్ చేశారు. ఆ షాపు సీజ్ కావడంతో యజమాని కోర్టు స్టే తెచ్చుకొని షాపు ఓపెన్ చేశారు. మళ్లీ కల్తీ చేస్తూ అధికారులకు దొరికిపోయాడు.

రెండు బెల్టు దుకాణాలు సీజ్

జిల్లాలో బెల్టు దుకాణాలు లేవని అధి కారులు చెపుతున్నారు. కానీ మంగళవారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికా రల దాడుల్లో గుడివాడ సర్కిల్‌లోని ఎడ్రప్రగడలో రెండు అనధికార గొలుసు దుకాణాలు నిర్వహిస్తూ పట్టుబడ్డారు. ఈ విషయమై ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సమీర్ మాట్లాడుతూ రెండు బెల్టుదుకాణాలతో పాటు నౌకరీ నామా కేసులు నమోదు చేశామన్నారు.

బ్యాంకుల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

- జిల్లాలో మూత పడ్డ బ్యాంకులు
- నగరంలో కదం తొక్కిన బ్యాంకు ఉద్యోగ సంఘాలు


మూతపడిన ఎస్‌బీఐ విజయవాడ మొయిన్ బ్రాంచ్

విజయవాడ : బ్యాంకుల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం ఉధృతం చేస్తామని బ్యాంకు ఉద్యోగ సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. మంగళవారం నగరంలో గాంధీనగర్‌లోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వద్ద యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ పిలుపు మేరకు బ్యాంకు ఉద్యోగ సంఘాలు ధర్నా నిర్వహించాయి. జిల్లాలో అన్ని బ్యాంకు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో అధికారులు, ఉద్యోగులు ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కారు. తమ డిమాండ్స్ పరిష్కరించకపోతే సెప్టెంబర్ 15వ తేదీ పార్లమెంటు వద్ద ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎంఏ గఫూర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు బ్యాంకులను అప్పగించే విధంగా నూతన సంస్కరణలు తెచ్చిందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థల మొండిబకాయిల వల్ల బ్యాంకింగ్ రంగం దివాళా తీసే పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్యాంకింగ్ రంగాన్ని దెబ్బతీసే ప్రజావ్యతిరేక విధానాలపై బాంకు ఉద్యోగ సంఘాలు చేపట్టే సమైఖ్య పోరాటానికి సీఐటీయూ మద్దతు ఇస్తుందన్నారు. ఏఐటీయూ రాష్ట్ర నాయకుడు ఓబులేసు మాట్లాడుతూ వాణిజ్య బ్యాంకుల సిబ్బంది సమస్యలపై పోరాటానికి సిద్ధమని అన్నారు. బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.అజయ్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకుల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటనికి సిద్ధమైనట్లు చెప్పారు. బ్యాంకులలో అన్ని కేడర్‌లలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థల బకాయిలను వెంటనే వసూలు చేయాలన్నారు.

మూతపడిన బ్యాంకులు..

బ్యాంకుల సమ్మె కారణంగా జిల్లాలో 250 బ్యాంకుల శాఖలు మూత పడ్డాయి. దాదాపు నాలుగు వేల మంది సిబ్బంది విధులను బహిష్కరించి ఒక రోజు సమ్మెలో పాల్గొన్నారు. అన్ని వాణిజ్యబ్యాంకులలో అన్ని సంఘాలు ఈ ఆందోళనలో పాల్గొన్నాయి. ఫలితంగా బ్యాంకుల లావాదేవీలు స్థంభించి ఖాతాదారులు ఇక్కట్ల పాలయ్యారు. ఆందోళనలో బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకులు కె.ఎస్.రావు, ఈఆర్‌కే మోహన్, పి.ఎల్. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఎంప్లాయిస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పిళ్లా ప్రకాష్ రత్న బాబు బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు తమ అసోసియేషన్ తరుపున సంఘీభావం తెలిపారు.

భవానీపురం ఏటీఎం దొంగల అరెస్ట్

వైజాగ్‌లో ఏటీఎంలో చోరీ చేస్తూ పట్టుబడ్డ వైనం


భవానీపురం సెంట్రల్ బ్యాంక్ ఏటీఎంలో చోరీచేసిన దొంగలు(ఫైల్)

భవానీపురం(విజయవాడ వెస్ట్) : సెంట్రల్ బ్యాంక్ ఏటీఎంలో చోరీ చేసిన దొంగలు పట్టుబడ్డారు. విశాఖపట్నంలోని ఏటీఎంలో మంగళవారం చోరీ చేస్తుండగా అక్కడి పోలీసులకు దొరికిపోయారు. ఈ విషయాన్ని అక్కడి పోలీసులు భవానీపురం పోలీసులకు సమాచారం అందించారు. వివరాలు.. గత నెల 14వ తేదీన భవానీపురం క్రాంబ్వే రోడ్‌లోని సెంట్రల్ బ్యాంక్ ఏటీఎంలోకి నలుగురు వ్యక్తులు ప్రవేశించి. డోర్‌ను నకిలీ తాళంతో తెరిచి కార్డు స్వైపింగ్ చేయడం ద్వారా దఫాలవారీగా రూ.72 వేలు నగదు డ్రా చేసుకుని పరారైన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి భవానీపురం పోలీసులు దొంగల కోసం గాలిస్తూనే ఉన్నారు. దీనిపై ఇటీవల డీసీపీ కాంతిరాణా టాటా దుండగుల ఫొటోలను మీడియాకు విడుదల చేశారు. ఏటీఎంలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం కలవారే ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని భావించిన పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లకు దొంగల ఫొటోలను పంపించి దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏటీఎం దొంగలు చోరీ చేస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.

ఉద్యోగులు విస్తృతంగా సేవలందించాలి

జెడ్పీ చైర్‌పర్సన్ అనూరాధ


క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిగా ప్రతిజ్ఞ చేస్తున్న చైర్‌పర్సన్ గద్దె అనూరాధ

చిలకలపూడి(మచిలీపట్నం) : ప్రజా అవసరాలకు అనుగుణంగా ఉద్యోగులు మరింత సేవలందించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ సూచించారు. జిల్లా పరిషత్ సమావేశపు హాలులో క్విట్ ఇండియా ఉద్యమానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు పేదరికం, అవినీతి లేని స్వచ్ఛభారత్ నిర్మాణానికి కుటుంబంలా ప్రజాఅవసరాలు తీర్చడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు లంకే నారాయణప్రసాద్, దాసరి కరుణజ్యోతి, డెప్యూటీ సీఈవో ఎం.కృష్ణమోహన్, ఏఓ కేవీ సుబ్బారావు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలు..

జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తూ చనిపోయిన సిబ్బంది కుటుంబ సభ్యులకు మంగళవారం కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. 15 మందికి జూనియర్ అసిస్టెంట్లుగా కారుణ్య నియామకం చేపట్టారు. కార్యక్రమంలో సీఈఓ ఎన్‌వీవీ సత్యనారాయణ, డెప్యూటీ సీఈఓ ఎం కృష్ణమోహన్, ఏఓ కేవీ సుబ్బారావు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్డుల అందజేత..

బందరు మండలం పొట్లపాలెం ఎంపీపీ పాఠశాలను మంగళవారం చైర్‌పర్సన్ గద్దె అనూరాధ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్ శిబిరాన్ని పరిశీలించి విద్యార్థులకు ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు లంకే నారాయణప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ గోపు సత్యనారాయణ, ఎంపీడీఓ జీవీ సూర్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు కుంచే దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.

సవరించిన యూజీసీ స్కేలు అమలు చేయండి


యూజీసీ వేతనాలు అమలు చేయాలంటూ ఎస్ఆర్ఆర్ వద్ద బ్లాక్‌డే నిర్వహిస్తున్న జేఏసీ నేతలు

మధురానగర్(విజయవాడ సెంట్రల్): యూనివర్సిటీ కళాశాల అధ్యాపకులకు సవరించిన యూజీసీ స్కేలు వెంటనే అమలు చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ ఇన్ సర్వీస్ అండ్ రిటైర్డ్ యూనివర్సిటీ అండ్ కాలేజి టీచర్స్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ మద్దాల ఆంతోని డిమాండ్ చేశారు. స్థానిక మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం బ్లాక్ డే నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంవత్సరం క్రితమే పే రివిజన్ జరిపించిన ప్రభుత్వం విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే అధ్యాపకులకు మాత్రం పేరివిజన్ అలసత్వం చూపటంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి వెంటనే అధ్యాపకులకు సవరించిన వేతనాలు అమలు చేయాలని కోరారు. జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ నరసింహమూర్తి, జీసీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కనిగంటి భాస్కరరావు, నాయకులు సుశీలరావు, మహిళా కార్యదర్శి శోభారాణి, లైబ్రేరియన్స్ అసోసియేషన్ నాయకులు లుముంబా, ఆక్టా రాష్ట్ర నాయకులు బీసీహెచ్ సంగీతరావు, ఆక్టా ప్రధాన కార్యదర్శి బీ రమేష్, ఏపీస్టేట్ పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపీచంద్, గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ నుంచి కె.చంద్రశేఖరరావు, జనార్ధనరావు, జీసీటీఏ జిల్లా అధ్యక్షుడు జీ తిరుపతి మాట్లాడారు. అనంతరం నల రిబ్బన్లు ధరించి ఏడో వేతన సిఫారసులు అమలు చేయాలని అధ్యాపకులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు.

ప్రాణాల మీదకు తెచ్చిన వడ్డీ వ్యాపారం

అప్పు తీసుకున్న వారి దాడిలో గాయపడ్డ వ్యక్తి

మంగళగిరి : ఆయన చేసే వడ్డీ వ్యాపారమే ప్రాణాల మీదకు తెచ్చిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విజయవాడలో నివాసముంటున్న నాగిరెడ్డి తాడేపల్లిలోని పీడబ్ల్యూడీ వర్క్ షాపులో ఏఈగా పని చేసి రిటైర్ అయ్యారు. వర్క్ షాపులో ఉద్యోగం చేస్తున్నప్పటి నుంచి నాగిరెడ్డి వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. తాడేపల్లి సీతానగరంలో పలువురుకి వడ్డీలకు డబ్బులిచ్చాడు. అయితే డబ్బులు తీసుకున్న కొందరు అధిక వడ్డీ వసూలు చేస్తున్నారు.. తాము చెల్లించలేమంటూ అడ్డం తిరిగారు. దీంతో కొంత కాలంగా కొందరితో వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో గతంలో వడ్డీకి డబ్బులు తీసుకున్న వారు నాగిరెడ్డిని అంతమొందించేందుకు ప్రయత్నించగా తప్పించుకున్నాడు. దీంతో డబ్బులు ఇవ్వాల్సిన పలువురిపై నాగిరెడ్డి కోర్టులో కేసు వేశారు. గుంటూరు కోర్టులో మంగళవారం వాయిదా చూసుకుని మంగళగిరి వచ్చాడు. ఇక్కడ ఉన్న కేసులలో వాయిదా విషయం తెలుసుకునేందుకు కోర్టుకు వెళ్తుండగా అక్కడ కాపు కాసి ఉన్న కొందరు నాగిరెడ్డిపై ఆకస్మికంగా కత్తితో మెడపై దాడి చేశారు. అక్కడే ఉన్న కొందరు అడ్డు పడటంతో దాడి చేసిన వారు పారిపోయారు. స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఘటన చోటు చేసుకోవడం పోలీసులను కంగు తినిపించింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నాగిరెడ్డిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి నిందితుల కొరకు గాలింపు చేపట్టినట్లు తెలిపారు.

సెక్రటేరియట్, హెచ్‌వోడీ భవన నిర్మాణాలపై వర్క్‌షాప్



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న అడిషనల్ కమిషనర్ షణ్మోహన్

భవానీపురం (విజయవాడ పశ్చిమ) : అమరావతి రాజధాని నగరంలోని ప్రభుత్వ కాంప్లెక్స్ మాస్టర్ ప్లాన్‌లో భాగమైన సెక్రటేరియట్, హెచ్‌వోడీలకు అవసరమైన భవన నిర్మాణాలపై మంగళవారం ఏపీ సీఆర్‌డీఏ కార్యాలయంలో వర్క్‌షాప్ జరిగింది. సీఆర్‌డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్‌షాప్‌లో 31 డిపార్ట్‌మెంట్‌లు, 98 హెచ్‌వోడీల ప్రతినిధులు పాల్గొని తమతమ అవసరాలను వివరించారు. మాస్టర్ ఆర్కిటెక్ట్ నార్మన్ ఫాస్టర్ ప్లస్ పార్టనర్స్ ప్రతినిధులు, మాస్టర్ ఆర్కిటెక్ట్‌కు లోకల్ కొలాబరేటింగ్ ఆర్కిటెక్ట్ అయిన జెనిసెస్ ప్రతినిధులు, అదనపు కమిషనర్ సగిలి షణ్మోహన్ ఇతర అధికారులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. గత నెలలో జీఏడీ నుంచి ఆయా విభాగాల అవసరాల గురించి అందిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల అవసరాలపై చర్చించారు. చాంబర్స్ ఎలా ఉండాలి, ఎన్ని భవనాలు అవసరమవుతాయి, ఎన్ని ఫ్లోర్లలో నిర్మాణాలు చేయాలన్న అంశంపై సవివరంగా చర్చించారు. దాదాపు 30 లక్షల చదరపు అడుగుల నిర్మాణాల తుది డిజైన్లను ఈ వర్క్‌షాప్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రూపొందించనున్నారు. చర్చించిన డేటా ఆధారంగా డిజైన్ ఎలా ఉండాలనేది నార్మన్ ఫాస్టర్ ప్లస్ పార్టనర్స్ ఒక అవగాహనకు వస్తారని కమిషనర్ తెలిపారు. వర్క్‌షాప్‌లో చర్చించిన అంశాల ద్వారా ఖరారు చేసిన ఫైనల్ డేటా ప్రకారం తుది డిజైన్లు రూపొందిస్తారని చెప్పారు.

నేత్రపర్వం కూచిపూడి వైభవం

బాల నర్తకీమణులకు నృత్యదీపిక అవార్డ్స్ ప్రదానం



నృత్య ప్రదర్శన

విజయవాడ కల్చరల్ : చిన్నారులు ప్రదర్శించిన అనేక కూచిపూడి అంశాలు నేత్రపర్వంగా సాగాయి. శ్రీవాగ్దేవి కూచిపూడి నృత్యాలయ, ఎస్‌ఫైన్ ఆర్ట్స్ సెంటర్ సంస్థలు సంయుక్తంగా దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత కళాశాలలో మంగళవారం నృత్యాజంలి, నత్యదీపక పురస్కారాల కార్యక్రమం నిర్వహించాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు ప్రదర్శించిన అంశాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాలను ప్రారంభించిన కూచిపూడి నాట్యాచా ర్యుడు వేదాంతం రాధేశ్యామ్ మాట్లాడుతూ కూచిపూడి నాట్యవైభవం దశదిశలా సాగుతోందన్నారు. కూచిపూడి కళాపీఠం అధ్యాపకుడు నాట్యాచార్య డాక్టర్ చింతారవి బాలకృష్ణ కూచిపూడి నాట్య సంప్రదాయం అంశంగా ప్రసంగించారు. పారిశ్రామికవేత్త కోగంటి సత్యం ప్రతినెలా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సప్పా శివకుమార్ బృందాన్ని అభినందించారు.

బాలలకు నృత్య దీపిక అవార్డుల ప్రదానం

సత్కార కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులను నృత్య దీపిక అవార్డులతో సత్కరించారు. తాడిపర్తి నాగతేజస్వి, కె.రేష్మితా అపూర్వ (అమలాపురం), మునగాల యశ్వంత లక్ష్మి (మంగళగిరి), తడవర్తి కుసుమిత (విజయనగరం), మాంబళ్ల ధన్యశ్రీ, ఆళ్ల శ్రీసాయిలాస్య, మాదిరెడ్డి నాగసాయి త్రిష (విజయవాడ)కు నృత్య దీపిక అవార్డులను అందించారు. కార్యక్రమాలను శ్రీవాగ్దేవీ కూచిపూడి నృత్యాలయ నిర్వాహకులు సప్పా శివకుమార్, హైదరాబాద్ చెందిన ఎం.సురేంద్రనాథ్ పర్యవేక్షించారు.



అవార్డులు అందుకుంటున్న కళాకారులు



తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో గ్రామీణ వైద్యులకు శిక్షణ తరగతులు (ఫైల్)

ప్రథమ చికిత్స సైతం అందక ఎందరో అభాగ్యుల ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిన హృదయవిధారక సంఘటనలు మారుమూల పల్లెల్లో ఎన్నో.. స్వాతంత్ర్య భారతంలో నేటికీ అందరికీ వైద్యం అందని ద్రాక్ష అనే వాస్తవం గుండెను పిండే చేదునిజం. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తన పాలనలో ఈ దుస్థితికి చికిత్స చేయాలని సంకల్పించారు. గ్రామీణ వైద్యులకు శిక్షణనిచ్చి వారి సేవలను విస్తృతం చేయాలని ప్రణాళిక రూపకల్పన చేశారు. ఆ మహానేత మరణంతో ఆ పథకానికి బ్రేక్‌పడింది. మళ్లీ ఇన్నేళ్లకు గ్రామీణ వైద్యుల సంఘటిత పోరాటంతో పాలకుల్లో కదలికవచ్చింది.

రాజన్న కల..
పల్లె వైద్యం కళకళ!

తెనాలి : గ్రామీణ వైద్యులకు శాస్త్రీయ శిక్షణనిచ్చి సామాజిక వైద్య సహాయకులు (కమ్యూనిటీ పారామెడిక్స్)గా తీర్చిదిద్దే కార్యక్రమం కొనసాగింపునకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆర్‌ఎంపీ/పీఎంపీ సంఘ నాయకులతో సోమవారం సచివాలయంలో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుముఖతను వ్యక్తం చేశారు. ఆర్‌ఎంపీ/పీఎంపీలకు శిక్షణనివ్వటం, కొంతకాలం ప్రభుత్వ ఆస్పత్రుల్లో, చంద్రన్న సంచార వైద్య వాహనాల్లో పనిచేసిన

గ్రామీణ వైద్యుల శిక్షణకు ప్రభుత్వ అంగీకారం

- సిరెంజి డౌన్ సమ్మె హెచ్చరికతో నిర్ణయం
- కార్యరూపం దాల్చనున్న నాటి వైఎస్ పథకం

మీదట పరీక్షలు జరిపి సర్టిఫికెట్‌ను ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది. జీవో జారీకి సన్నాహాలు చేస్తున్నట్టు స్వయంగా వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ప్రకటించారు. దీంతో గ్రామీణవైద్యుల ఆందోళనకు ఫలితం లభించినట్టయింది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ పథకం కార్యరూపం దాల్చనుంది.

దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి కలల రూపం

వైద్య కళాశాలల విద్యార్థుల ఆందోళనకు తలొగ్గిన ప్రభుత్వం ఆర్‌ఎంపీల పరీక్షల నిర్వహణను ఏనాడో నిలిపివేసింది. దీంతో కొత్తగా ఆర్‌ఎంపీల గుర్తింపునకు అవకాశం లేకుండాపోయింది. ఆధునిక వైద్యులు తొంగిచూడని మారుమూల ప్రాంతాలు, గ్రామాల్లో పేదలు ఆధారపడేది గ్రామీణ వైద్యులపైనే. ప్రభుత్వ వైద్యులు పల్లెల ముఖం చూడకుండా, గ్రామీణ వైద్యులకు చెక్ పెడితే, పేదలకు కనీస వైద్యం ఎలాగన్న ప్రశ్నకు జవాబే 'కమ్యూనిటీ పారామెడిక్స్' వ్యవస్థకు నాంది. గ్రామాల్లో కమ్యూనిటీ పారామెడిక్స్‌ను తేవాలన్న ఉద్దేశంతో 2008లో ఈ పథకానికి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రూపకల్పన చేశారు.

ప్రతి వెయ్యి మందికి ఒక వైద్యుడు ఆశయంతో..

ఉమ్మడి రాష్ట్రంలో పీఎంపీ/ఆర్‌ఎంపీలు లక్షకు పైగా ఉన్నారు. వీరిలో 51 వేల మందిని గుర్తించి వెయ్యి గంటల శిక్షణను ఏడాదిలో పూర్తిచేయాలని నిర్ణయించారు. పాఠ్యాంశాల బోధన, ప్రభుత్వ ఆస్పత్రుల్లో శిక్షణ, 100 గంటలు 104లో అనుభవం కల్పించాక అర్హత పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణుల వారి సేవలను 2012–13 నుంచి అధికారికంగా స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారిని డాక్టర్లుగా కాకుండా 'కమ్యూనిటీ పారామెడిక్స్' (సామాజిక వైద్య సహాయకులు)గా వ్యవహరించాలని నిర్దేశించింది. వీరి గుర్తింపు కారణంగా ప్రతి వెయ్యి జనాభాకు కనీసం ఒక వైద్యుడు ఉండాలన్న ఆశయం నెరవేరుతుంది.

డాక్టర్ వైఎస్సార్ మరణంతో బ్రేక్

వైద్యవిధాన పరిషత్, హెచ్‌ఎంఆర్‌ఐతో కలిసి ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డు 2009–10లో తొలి దశలో 22 శిక్షణ కేంద్రాలు ఆరంభించింది. 56 వేల దరఖాస్తులు రావటంతో వీటిని 37కు పెంచారు. డాక్టర్ బ్రహ్మారెడ్డి తెలుగులో పాఠ్యపుస్తకాలు తెచ్చారు. ఇటలీ, బ్రిటన్ నుంచి తెప్పించిన కృత్రిమ దేహాలతో శరీర నిర్మాణ పాఠాలు, సీడీలు, ప్రొజెక్టర్ ఉపయోగించి, 2011 సెప్టెంబరుకు 48,600 మందికి శిక్షణనిచ్చారు. కేటాయించిన బడ్జెట్లో రూ.6.50 కోట్లు విడుదలయింది. ఇంతటి ఉదాత్తమైన పథకానికి డాక్టర్ వైఎస్ మరణంతో బ్రేక్ పడింది. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చొరవతో రంగంపైకి వచ్చిన ఈ విధానాన్ని, ఆయన ప్రవేశపెట్టిన పలు ఇతర పథకాల్లాగే అసంపూర్తిగా నిలిపివేశారు. వేలాది మందికిపైగా శిక్షణనిచ్చినా అర్హత పరీక్షపై వైఎస్ తర్వాతి పాలకులు పట్టించుకోలేదు.

'సిరెంజ్ డౌన్' హెచ్చరికలతో..

రాష్ట్ర విభజన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకం కొనసాగింపునకు హామీనిచ్చినా, మూడేళ్లుగా కాలయాపన మినహా కార్యాచరణ లేకుండా పోయింది. వైద్య సహాయకులుగా గుర్తింపునిస్తే, తక్కువ ఖర్చుతో ప్రాథమిక ఆరోగ్య సేవలను అందిస్తామని చెబుతున్నా, పట్టని ప్రభుత్వంపై గ్రామీణ వైద్యులు మండిపడుతున్నారు. నిర్ణీత గడువునిచ్చి, అప్పటిలోగా అమలు నిర్ణయం ప్రకటించకుంటే సిరెంజ్ డౌన్ సమ్మెకు దిగి, గ్రామస్థాయి నుంచి ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోనే సోమవారం జరిగిన చర్చలు ఫలించి, గ్రామీణ వైద్యుల శిక్షణకు కొన్ని షరతులతో ప్రభుత్వం అంగీకరించింది. జీవో విడుదలకు సిద్ధమైంది.



ముఖ్యమంత్రి చంద్రబాబుకు సంఘ నేతల వినతి (ఫైల్)

ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఓపెన్ స్కూల్ సొసైటీ స్టేట్ కో–ఆర్డినేటర్ అక్బర్‌అలీ

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమం) : పాఠశాల చదువును మధ్యలో నిలిపివేసిన విద్యార్థులు ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకొని చదువులను పూర్తి చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ స్టేట్ కో–ఆర్డినేటర్ అక్బర్‌అలీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సోసైటీ ఆధ్వర్యంలో విద్యాభ్యాసాన్ని మధ్యలో నిలిపివేసిన విద్యార్థుల కోసం అవగాహన ర్యాలీని వన్‌టౌన్‌లోని వస్త్రలత తదితర ప్రాంతాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్బర్‌అలీ మాట్లాడుతూ వన్‌టౌన్ తదితర ప్రాంతాల్లో సుమారు పది వేల మంది విద్యార్థులు చదువును మధ్యలో ఆపివేసినట్లు గుర్తించామన్నారు. వారందరికీ ఓపెన్ స్కూల్ మంచి అవకాశాన్ని కల్పిస్తోందని తెలిపారు. దీనిని మంచి అవకాశంగా భావించి ప్రతి ఒక్కరూ తమ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. జిల్లా కో–ఆర్డినేటర్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియెట్ కోర్సులను పూర్తి చేసుకోవటానికి అవకాశముంటుందని వివరించారు. ప్రతి దుకాణ యజమాని ఒకవేళ తమ వద్ద చదువు ఆపివేసిన విద్యార్థులు ఉంటే వారికి ఈ విధానాన్ని తెలియజేసి వారిని ప్రోత్సాహించాలని చెప్పారు. ఓపెన్ స్కూల్ వివరాల కోసం 94409 44038 సెల్ నంబరుకు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఫ్యూచర్ పాత్ విద్యాసంస్థ విద్యార్థులు పాల్గొని చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫ్యూచర్‌పాత్ విద్యాసంస్థల డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఓపెన్ స్కూల్ విధానంపై అవగాహన ర్యాలీ

2 రోజులు.. 1,992 గృహాలు!

సాక్షి, మచిలీపట్నం : ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలనే ఉద్దేశంతో కలెక్టర్ లక్ష్మీకాంతం గృహ నిర్మాణ అధికారులకు టార్గెట్ విధించారు. శుక్రవారంలోగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పనులు ప్రారంభించేలా లబ్ధిదారుల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. హౌసింగ్ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా 2016–17 ఆర్థిక సంవత్సరానికి గాను ఎన్టీఆర్ రూరల్, అర్బన్ హౌసింగ్ పథకం కింద 18,840 గృహాలను మంజూరు చేశారు. మంజూరు చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ 234 ఇళ్లు మాత్రమే పూర్తి చేశారు. 1,992 గృహాలు పునాది దశకు చేరలేదు. ఈ నేపథ్యంలో కేవలం రెండు రోజుల్లో దాదాపు రెండు వేల గృహాల నిర్మాణ పనులు ప్రారంభించాలంటే ఎలా సాధ్యం అని హౌసింగ్ అధికారులు ప్రశ్నిస్తున్నారు.


గృహనిర్మాణశాఖ కార్యాలయం

- కలెక్టర్ టార్గెట్
- శుక్రవారంలోగా ప్రారంభించేలా ఆదేశం
- దిక్కుతోచని అధికారులు

ఇళ్ల నిర్మాణాలపై ప్రజల అనాసక్తి..

ప్రభుత్వం ఇంటికి రూ.1.50 లక్షలు మంజూరు చేస్తోంది. సకాలంలో బిల్లులు అందడం లేదన్న కారణంగా కొంత మంది పథకానికి దూరం అవుతున్నారు. ప్రస్తుతం గృహ నిర్మాణ సామగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం అందజేస్తోన్న రూ.1.50 లక్షలు ఎందుకూ సరిపోవడం లేదన్నది లబ్ధిదారుల వాదన. తమ స్థాయిలో ఎంత కాదన్నా కనీసం ఇంటి నిర్మాణానికి రూ.4 నుంచి రూ.5 లక్షలు వ్యయం అవుతోందని, ప్రభుత్వం ఇస్తున్న మొత్తం చాలడం లేదంటున్నారు.

ఇళ్ల కోసం..

ఇళ్లు కావాలంటే జన్మభూమి కమిటీ సభ్యుల సిఫార్సులు తప్పనిసరిగా మారింది. వారు అధికారులకు సిఫార్సు చేయాలంటే ఒక్కో లబ్ధిదారుడు రూ.20 వేలు ముట్టజెప్పాల్సి వస్తోంది. దీంతో మరికొంత మంది వెనకంజ వేస్తున్నారు.

ప్రస్తుతం లబ్ధిదారుల నమోదు ప్రక్రియ ఆన్‌లైన్ చేయడం, వాటిలో ఆధార్, బ్యాంక్ అకౌంట్లు సక్రమంగా లేక బిల్లుల చెల్లింపుల్లో అంతులేని ఆలస్యం చోటుచేసుకుంటోంది. అప్పులు తెచ్చి ఇళ్లు నిర్మిస్తున్నా.. బిల్లులు మాత్రం సకాలంలో మంజూరు కాకపోవడంతో ఎందుకొచ్చిన అవస్థలులే అని పథకం వైపు దృష్టి సారించడం లేదు.

గృహ నిర్మాణ అధికారుల రుసరుస!

కలెక్టర్ ప్రతి సమావేశంలో హౌసింగ్ అధికారులపై నిర్మాణాలు వేగవంతం చేయాలని ఒత్తిడి తెస్తుండటం.. క్షేత్ర స్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉండటంతో తామేమి చేయాలని హౌసింగ్ అధికారులు లోలోపల ఆందోళన చెందుతున్నారు. ఇదే విషయమై అధికారులందరూ కలిసి సామూహిక సెలవులో వెళ్లాలని భావించినట్లు సమాచారం. ఆదివారం విజయవాడలో అంతర్గత సమావేశం నిర్వహించి చర్చించినట్లు తెలిసింది. విషయాన్ని గ్రహించిన కలెక్టర్ శుక్రవారంలోగా నిర్మాణాలు మొదలు పెట్టాలని ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కేవలం రెండు రోజుల్లో సమస్యల ఎలా పరిష్కారం అవుతుందా? అని ఆందోళన చెందుతున్నారు.

2016–17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తయిన ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తే..

నియోజకవర్గం పేరు	కేటాయించిన ఇళ్లు	పనులు ప్రారంభం	పునాది దశకు చేరుకున్నవి	పునాది దశలో ఉన్నవి	గోడల దశలో ఉన్నవి	పైకప్పు స్థాయిలో ఉన్నవి	పూర్తయినవి
అవనిగడ్డ	1,250	116	576	777	156	403	51
గన్నవరం	2,188	367	978	480	112	423	14
గుడివాడ	1,250	275	451	351	93	347	0
జగ్గయ్యపేట	1,400	8	330	343	129	584	0
కైకలూరు	1,250	111	349	368	136	512	1
మచిలీపట్నం	2,350	88	917	229	95	431	36
మైలవరం	1,300	103	444	531	194	435	0
నందిగామ	1,250	28	285	370	122	510	0
నూజివీడు	1,250	28	285	370	122	510	0
పామర్రు	1,602	342	565	525	133	342	22
పెడన	1,250	88	497	315	124	397	0
పెనమలూరు	1,250	41	337	304	117	288	110
తిరువూరు	1,250	337	328	455	216	526	0

వేడుకగా పురుషోత్తమ భారతీస్వామి జన్మదినం


పురుషోత్తమ భారతీ మహాస్వామి

విజయవాడ కల్చరల్ : శివగంగ పీఠాధిపతి పురుషోత్తమ భారతీ మహాస్వామి జన్మదిన వేడుకలు మంగళవారం భక్తులు, శివరామకృష్ణ క్షేత్రం పాలక మండలి సభ్యుల సమక్షంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. శివరామకృష్ణ మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. స్వామి చేస్తున్న అనుష్టానాలను తిలకించారు. దేవాలయాన్ని పాలక మండలి సభ్యులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. దేవాలయ ప్రాంగణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, సీతారామచంద్రులకు, చంద్రశేఖర స్వామి వార్లకు అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని దర్శించుకోవటానికి హైదరాబాద్, కర్నాటక, శృంగేరీ, శివగంగ ప్రాంతాలనుంచి భక్తులు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు. పురుషోత్తమ భారతీ స్వామి ఉదయం శ్రీ శారదా చంద్రమౌళీశ్వరలకు శ్రీ చక్రార్చన, త్రికాల పూజలు జరిపారు. వేదపండితులు చతుర్వేద పారాయణం చేశారు. శివరామకృష్ణ క్షేత్రం ధర్మాధికారి శిష్లా హనుమత్ ప్రసాద్ మాట్లాడుతూ పురుషోత్తమ భారతీ జన్మదినం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివగంగ పీఠం నిర్వహణలో దేవాలయ ప్రాంగణంలో 25 వ తేదీ వినాయక చవితి, సెప్టెంబరు 3వ తేదీ వామన జయంతి, 5వ తేదీ అనంత పద్మనాభవత్రం, కార్యక్రమాలు, 6 వ తేదీ బుధవారం పురుషోత్తమ భారతీ చాతుర్మాస్య దీక్ష ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు సేతు మాధవ శర్మ, శృంగేరీ శారదా పీఠం కార్యనిర్వహణ అధికారి ఎస్ఎస్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'స్వచ్ఛ రైల్వే'పై ప్రయాణికులకు అవగాహన


ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న రైల్వే అధికారులు

రైల్వేస్టేషన్(విజయవాడ) : స్వచ్ఛపాక్‌వాడ్ కార్యక్రమంలో భాగంగా 'స్వచ్ఛ రైల్వే'పై అధికారులు మంగళవారం ప్రయాణికులకు అవగాహన కల్పించారు. రైల్వే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ప్రయాణికుడు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకు విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని రైల్వే స్టేషన్లలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం పలు రైళ్లకు స్వచ్ఛభారత్ బ్యానర్లను తగిలించి పలువురు ప్రయాణికులకు అవగాహన కల్పించారు. విజయవాడ రైల్వేస్టేషన్ మేనేజర్ సి.హెచ్.సురేష్, సి.టి.ఐ కె.వెంకటరావు పాల్గొన్నారు.

అభయాంజనేయుడి సన్నిధిలో ఏడీసీ చైర్మన్ పూజలు


ఆలయంలో పూజలు చేస్తున్న లక్ష్మీ పార్థసారథి


హనుమాన్‌జంక్షన్ రూరల్ : ప్రసిద్ధ అభయాంజనేయ స్వామి దేవస్థానాన్ని అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏడీసీ) చైర్మన్, సీనియర్ ఐఏఎస్ అధికారి లక్ష్మీ పార్థసారథి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.వి.ఆర్.నాగేశ్వరరావు, అర్చక బృందం సాదర స్వాగతం పలికారు. అంజనీపుత్రుడికి ఆమె తమలపాకులతో పూజ నిర్వహించారు. అనంతరం లక్ష్మీ పార్థసారథి విలేకరులతో మాట్లాడుతూ అభయాంజనేయ స్వామి దేవస్థానాన్ని దర్శించుకోవాలనే ఆకాంక్ష ఎప్పటి నుంచో ఉందని, ఈ రోజు ఆలయానికి రావటం ఆనందంగా ఉందన్నారు. హనుమంతుడి ఆశీస్సులతో అమరావతి అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కృష్ణామిల్క్ యూనియన్ డైరెక్టర్ చలసాని ఆంజనేయులు, బాపులపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్లి వెంకట్రావ్, దంటగుంట్ల, తిప్పనగుంట సర్పంచులు కురిమిని శ్రీనివాసరావు, కలపాల భీమయ్య పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం



ఇంద్రకీలాద్రి(విజయవాడ) : దుర్గమ్మ నిత్యాన్నదాన పథకానికి మచిలీపట్నానికి చెందిన భక్తుడు మంగళవారం విరాళం అందజేశారు. అట్లూరి సత్యనారాయణ ప్రసాద్ రూ.1,11,116 అందించారు. అనంతరం ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలను, అమ్మవారి శేషవస్త్రాలను ఆలయ అధికారులకు అందజేశారు.

సుమనోహరం సౌమ్య నృత్య ప్రదర్శన


నాట్యం చేస్తున్న సౌమ్య

విజయవాడ కల్చరల్ : మొగల్రాజపురంలోని కల్చరల్ సెంటర్‌లో ది కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ, అమరావతి, నెలవారీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం డాక్టర్ భాగవతుల సౌమ్య ప్రదర్శించిన కూచిపూడి అంశాలు నేత్రపర్వంగా సాగాయి. వందలాది మంది చిన్నారులకు శిక్షణనిస్తున్న ఆమె తన బృందంతో నవరసాలనూ మేళవిస్తూ సర్వసతీ పూజను అభినయించారు. అమ్మవారి శక్తిని వైభవాన్ని చాటుతూ కుంజతలాయ తాక్షి, వెంకరత్నం రచించిన అమరావతి కీర్తన, అన్నమయ్య భక్తి గానం చేసి స్వర పరిచిన క్షీరాబ్ధికన్యకు కీర్తనలకు అభినయించారు. కార్యక్రమంలో పాల్గొన్న మృదంగ విద్వాంసురాలు దండమూడి సుమతి రామమోహనరావు మాట్లాడుతూ యువత తమ చదువులతో పాటు, ఇతర శాస్త్రీయ సంగీత, నృత్యాలను అభ్యసించాలని కోరారు. విశ్రాంత హిందీ అధ్యాపకులు డాక్టర్ వెన్నావల్లభరావు మాట్లాడుతూ చరిత్రకు, ప్రాచీన సాహిత్యానికి, సంబంధించి విశేషమైన కృషి చేస్తున్న కల్చరల్ సెంటర్ కృషిని అభినందించారు. ది కల్చరల్ సెంటర్ సీఈఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు గోళ్ళ నారాయణరావు, లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గుమ్మా సాంబశివరావులతో పాటు భాగవతుల యజ్ఞనారాయణ శర్మ, మధుమహాలక్ష్మి ప్రాపర్టీస్ సీఈవో సందీప్ మండవ పాల్గొన్నారు.



సెల్ తడిస్తే ఫికర్ వద్దు.. జాగ్రత్తలు అద్దు!

పాత గుంటూరు : నిత్య జీవితంలో మానవుడికి మొబైల్ ఫోన్ లేందే కాలంగడవని పరిస్థితి కొనసాగుతోంది. నేటి ఆధునిక సమాజంలో మనిషి భోజనం చేయకుండా ఉండవచ్చేమో కానీ.. మొబైల్ ఫోన్ లేకుండా ఉండలేకపోతున్నాడంటే అతిశయోక్తి కాదు. బయటకు వెళ్లిన సమయంలో వర్షం వస్తే మన వెంట ఉండే మొబైల్ ఫోన్ తడిసి పాడైపోయే అవకాశం ఉంటుంది. వర్షంలో బయటకు వెళ్లే వారు మొబైల్ ఫోన్ విషయంలో తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పొరబాటున మొబైల్ ఫోన్ తడిస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. స్మార్ట్ ఫోన్‌ను ఎలా శుభ్రం చేసుకోవాలి.. తదితర ప్రశ్నలకు నిపుణుల సూచనలు తెలుసుకుందాం.

రక్షణ కవచాల ఏర్పాటు తప్పనిసరి

వర్షాకాలం బయటకు వెళ్లే సమయంలో వర్షానికి మొబైల్ తడవకుండా ఉండేందుకు ఫోన్‌కు రక్షణ కవచాలను (సెల్ కవర్స్)ను ఏర్పాటు చేసుకోవాలి. వర్షంలో బయలుదేరాల్సి వస్తే సెల్ స్విచ్ ఆఫ్ చేయడం ఉత్తమం. వర్షంలో తడిస్తే సెల్ ఫోన్‌ను ఆన్ చేయకుండా చార్జింగ్ పెట్టరాదు.

పనితీరు చెక్ చేసుకోవాలి

- వర్షానికి మొబైల్ ఫోను తడిచినట్లు భావిస్తే మీ డివైజ్ పనితీరు ఎలా ఉందో ముందుగా తెలుసుకోవాలి. ఈ సమయంలో కీ ప్యాడ్ ఉన్న మొబైల్ అయితే బటన్లను ఎక్కువగా ప్రెస్ చేయరాదు. అనంతరం మొబైల్ ఫోన్ నుంచి బ్యాటరీని వేరుచేయండి. ఇలా చేయడం వల్ల షార్ట్ సర్క్యూట్ బెడద తగ్గుతుంది.
- కీప్యాడ్ ప్యానల్‌ను వేరుచేయడం. ఫోన్ లోని సిమ్, మెమరీ కార్డును వేడి చేసి పొడి టవల్ తీసుకుని తడి ఉన్న ప్రదేశాన్ని డ్రై చేయాలి.
- తడి అయిన ప్రదేశం ఆరిన అనంతరం ఫోన్‌ను 24 గంటల పాటు బిగుతైన ఎయిర్ కంటైనర్‌లో ఉంచాలి. ఫోన్ పూర్తిగా ఆరినట్లు అనిపిస్తే బ్యాటరీని జత చేసి స్విచ్ ఆన్ చేయాలి.

స్మార్ట్ ఫోన్ విషయంలో..

- స్మార్ట్ ఫోన్ స్క్రీన్‌పై తడి కనిపిస్తే ముందుగా సెల్ స్విచ్ ఆఫ్ చేయాలి.
- బ్యాటరీ, మెమరీ కార్డు, సిమ్ కార్డులను వేరు చేయాలి.
- మొదట బ్యాటరీని ఆరబెట్టాలి.
- కంప్యూటర్, టీవీలకు సమీపంలో తడిచిన సెల్‌ఫోన్‌ను ఉంచరాదు.
- స్పీకర్లు, రిసీవర్లలో నీరు వెళ్లే అవకాశం ఉంటుంది.
- వీటిలో తడి పూర్తిగా ఆరిన అనంతరమే బ్యాటరీని జత చేయాలి.
- వర్షంలో సెల్ ఫోన్‌తో ప్రయాణిస్తుంటే ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం ఉత్తమం.
- ఫోన్ కవర్లు మార్కెట్‌లో రూ.10 నుంచి రూ.200 వరకు లభిస్తున్నాయి.

టచ్ స్క్రీన్ విషయంలో అప్రమత్తత అవసరం

- స్మార్ట్ ఫోన్, టాబ్లెట్ పీసీలను ఉపయోగించే వారు తరచూ స్క్రీన్ క్లీనింగ్ విషయంలో అప్రమత్తత పాటించాల్సి ఉంది. లేకుంటే టచ్ స్క్రీన్ మన్నిక కోల్పోయే అవకాశం ఉంది.
- స్క్రీన్‌ను శుభ్రం చేసేందుకు డిస్టిల్డ్ వాటర్ లేదా వైట్ వెనిగర్‌ను ఉపయోగించాలి. లేనిపక్షంలో క్లీనింగ్ కిట్‌తో వచ్చిన సొల్యూషన్‌తో క్లీన్ చేయవచ్చు.
- స్క్రీన్‌ను శుభ్రం చేసేందుకు కఠిన రసాయనాలు, ఆల్కహాల్ ఆధారిత పదార్థాలను వినియోగించరాదు.
- శుభ్రం చేసేందుకు మైక్రోఫైబర్ క్లాత్‌ను మాత్రమే వాడితే మంచిది. ఇవి మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.
- స్క్రీన్ క్లీనింగ్‌కు గరుకు బట్టలు, పేపర్ టవల్స్, టిష్యూ పేపర్స్ వంటి వాటిని ఉపయోగించకండి. చేతులతో స్క్రీన్‌పై బలంగా రాపిడి చేయరాదు. వీటిని ఉపయోగించినట్లయితే స్క్రీన్‌పై గీతలు పడే అవకాశం ఉంది.



వేదం.. అణువణువున

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ శైవక్షేత్రంగా భాసిల్లుతున్న కోటప్పకొండ వేదఘోషతో ప్రతిధ్వనిస్తోంది. చతుర్వేదాలు అభ్యసించే విద్యార్థులతో కోటయ్య సన్నిధి కళకళలాడుతోంది. వేదాలతో పాటు పలు రకాల సూక్తాలు, ధర్మశాస్త్రాలను ఇక్కడ బోధిస్తున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు ఇక్కడ లయబద్ధంగా ఉచ్ఛరించే వేద మంత్రాలతో ఈ ప్రాంతం పులకిస్తోంది. బ్రహ్మాది దేవతలకు మంత్రోపదేశం చేసిన మేధోదక్షిణామూర్తి కొలువైన కోటప్పకొండ వేద ప్రతిధ్వనితో దేదీప్యమానంగా వెలుగొందుతోంది.



కోటప్పకొండలో వేద పాఠశాల భవనం

- నిర్మలయా ప్రశాంతాయ దక్షిణమూర్తయే నమః
- వేద ఘోషతో ప్రతిధ్వనిస్తున్న కోటప్పకొండ
- టీటీడీ ఆధ్వర్యంలో వేద పాఠశాల నిర్వహణ
- స్మార్త, ఆగమ విద్యాబోధన

నరసరావుపేట రూరల్ : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కోటప్పకొండ దిగువభాగంలో వేదపాఠశాలను నిర్వహిస్తున్నారు. మూడేళ్ల క్రితం కోటప్పకొండలో కొలువై ఉన్న త్రికోటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలోనే పాఠశాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఏడాది కొండ దిగువన పక్కా భవనాల నిర్మాణం పూర్తిచేయడంతో అందులో వేదపాఠశాల సాగుతోంది. 16 మంది విద్యార్థులతో ప్రారంభమైన వేదపాఠశాల నేడు 60 మంది విద్యార్థులతో అలరారుతోంది.

నాలుగు విభాగాల్లో వేద విద్య..

వేద పాఠశాలలో నాలుగు విభాగాల్లో విద్యార్థులకు వేదాలను బోధిస్తున్నారు. కృష్ణయజుర్వేదం, యజుర్వేదస్మార్తం, శైవాగమం, సంస్కృతంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. వేద విద్యను వ్యాప్తిచేయడంలో భాగంగా టీటీడీ ఆధ్వర్యంలో రాష్ట్ర నలుమూలలా వేద విద్యాలయాలు ఏర్పాటు చేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తి ఉన్న అభ్యర్థులు వేద విద్యకు అర్హులుగా నిర్ణయించి అందుకు తగిన ఏర్పాటు చేశారు. ఆయా విభాగాల్లో శిక్షణ పొందిన ధర్మవీరులు దేశ నలుమూలల ఆధ్యాత్మికత వ్యాప్తికి కృషి చేస్తారు. ఆలయ ప్రతిష్టలు, దైవపూజలు, శాంతి కల్యాణాలకు సంబంధించి శైవాగమనాన్ని బోధిస్తారు. మనిషి పుట్టుక మొదలుకొని గిట్టిన అనంతరం నిర్వహించే క్రతువులను స్మార్తంలో చెబుతారు.



వేదాలు వల్లెవేస్తున్న చిన్నారులు

విద్యార్థులకు సకల సౌకర్యాలు..

వేదపాఠశాలలో చేరిన విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు అవసరమైన విద్యతో పాటు విద్యానంతరం ఆర్థిక సహకారాన్ని కూడా టీటీడీ అందిస్తో సంస్కృతంలో విద్యాబోధన కొనసాగుతుంది. 12 ఏళ్ల వేద అధ్యయనం పూ విద్యార్థులకు సలక్షణ ఘనాపాటి, 8 ఏళ్ల స్మార్తం పూర్తిచేసిన వారికి స్మార్త భట్టారక, ఆగమమం పూర్తిచేసిన వారికి ఆగమ భట్టారక సర్టిఫికెట్లను అం వీటితో పాటు వీరి జీవనానికి అవసరమైన ఆర్థిక సహకారం అందుతుంది కోర్సులో చేరిన విద్యార్థులకు రూ.3 లక్షలు, 8 ఏళ్ల కోర్సులో చేరిన వారికి ఆయా విద్యార్థుల పేరు మీదగా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తారు. కోర్సు పూర్తయి తరం సర్టిఫికెట్లతో పాటు వడ్డీతో కలిపి నగదును అందిస్తారు.




పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు

సంప్రదాయాలకు విస్తృత ప్రచారం

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిలిచిన యోగ విద్యను వేద విద్యతో మిళిత ఇక్కడ అందిస్తున్నారు. ఉదయాన్నే బ్రహ్మ ర్తాన నిద్రలేచిన విద్యార్థులు 6 నుంచి 7 గం వరకు యోగాసనాలు అభ్యసిస్తారు. ప్రాణా ఓం కారం, శాంతి మంత్రాలను పఠించి యో విద్యను పూర్తిచేస్తారు. అనంతరం తమ దైన కార్యక్రమాలను నిర్వహించుకుని వేద విద్య మిస్తారు.



నాదం !



వ వేద
త్తోంది.
పూర్తిచేసిన
ళ
ందిస్తారు.
. 12 ఏళ్ల
రూ.లక్ష
ున అనం

ప్రతీకగా
ం చేసి
ముహూ
టల
యామం,
ాగ
ందిక
కు ఉపక్ర

వేద పఠనం రక్షణ కవచం



కోటప్పకొండ శైవక్షేత్రంలో వేద పఠనం చేయడం ద్వారా మంచి ఫలితాలు లభిస్తాయి. వేద పఠనం ద్వారా ఉద్భవించే శక్తి తరంగాల వల్ల కోటప్పకొండ పరిసర ప్రాంతాలు స్వామి వారి రక్షణ వలయంలో ఉన్నట్టుగా భావించవచ్చు. వేద పఠనం వల్ల సకల శుభాలు వనగూరుతాయి.

– కృష్ణవాసుకి శ్రీకాంత్, సంస్కృత అధ్యాపకుడు

స్వామి వారి చెంత వేద పఠనం అద్భుతం



వేదాలకు మూలమైన మేధోదక్షిణామూర్తి సన్నిధిలో వేద పఠనం చేయడం పూర్వ జన్మ సుకృతం. భగవంతుడు మంత్రం ఆధీనంలో ఉంటాడు. అటువంటి మంత్రంలో ఉన్న శక్తి స్వామి వారి సన్నిధిలో వేద పఠనం వల్ల ద్విగుణీకృతమవుతుంది. కొండపైన స్వామి వారు కొండ కింద, స్వామి పాదాల చెంత వేద పఠనం అద్భుతం.

– చంద్రశేఖర ఘనాపాటి, అధ్యాపకుడు





వేద పఠనం చేస్తున్న విద్యార్థులు

- రైతు బజార్ల ద్వారా అమలు
- ఐదు కేజీలు కనీసం ఆర్డర్ ఇస్తే కూరగాయలు ఇంటికే
- ఈవారంలో మున్సిపాల్టీల్లో అమలుకు శ్రీకారం
- యాప్‌పై విస్తృత ప్రచారానికి రంగం సిద్ధం

కూర్చున్న చోటికే కూరగాయలు!



ఆన్‌లైన్ విధానం ద్వారా కూరగాయల సరఫరాకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే విజయవాడలోని రెండు రైతు బజార్లలో ఈ విధానం అమలు చేస్తుండగా ఈ వారంలో జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల పరిధిలోని రైతు బజార్లలో అమలుకు రంగం సిద్ధం చేస్తోంది. ఉద్యోగులు, వృద్ధులు మార్కెట్‌కు వచ్చి కూరగాయలు తీసుకెళ్లలేని వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

గుడివాడ : యాప్‌లో ఆర్డర్ చేస్తే నేరుగా రైతుబజారు నుంచి ఇంటికి కూరగాయలు తీసుకొచ్చే విధానం అందుబాటులోకి వచ్చింది. విజయవాడ నగరంలో రెండు రైతుబజార్లలో అమలు చేసిన ఈ విధానం కొద్దిరోజుల్లో మున్సిపాల్టీల్లోని రైతు బజార్లలో అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో 22 రైతుబజార్లు ఉన్నాయి. ఆన్‌లైన్ కూరగాయల సరఫరా విధానం ప్రస్తుతం విజయవాడలోని కేదారేశ్వరపేట, సింగ్ నగర్ రైతు బజార్లలో అమలు చేస్తున్నారు. ఈ వారంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ కేంద్రాల్లో ఉన్న రైతు బజార్లలో ఆన్‌లైన్ కూరగాయల విధానం అమలు పరచాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఇందులో భాగంగానే ఆన్‌లైన్ విధానం, మొబైల్ యాప్‌పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.

యాప్ ద్వారానే అన్నీ..

వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఈ రైతుబజార్ కృష్ణా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అందులో అడిగే వివరాలు నింపి ఏఏ కూరగాయలు కావాలి అనే దాన్ని నింపి ఆర్డర్ ఇస్తే మనం కోరుకున్న నాణ్యమైన కూరగాయలు ఇంటి తలుపు తడతాయని చెబుతున్నారు.

ఐదు కేజీల కూరగాయలు కనీసం ఆర్డర్‌గా..

యాప్ ద్వారా కూరగాయలు బుక్ చేసుకోవాల్సిన వారు కనీసం ఐదు కేజీల కూరగాయలు ఆర్డర్ ఇవ్వాల్సి ఉంది. అంతకన్నా తక్కువ ఆర్డర్‌కు డెలివరీ ఉండదు. ప్రతి రోజు ఉదయం 10 నుంచి 12 గంటలలోపు ఆర్డర్ ఇవ్వాలి. వచ్చిన ఆర్డర్‌ను అదే రోజు సాయంత్రం 4 నుంచి 6 గంటలలోపు ఇంటికి డెలివరీ ఇస్తారు.

కేజీకి రూ.5 అదనం

ఇంటికి డెలివరీ ఇవ్వటానికి కేజీకి రూ.5 అదనంగా తీసుకుంటారు. రైతు బజారు బోర్డు ధరకన్నా ప్రతి కూరగాయల రకానికి ఐదు రూపాయలు డెలివరీ చేసినందుకు పొందుతారు. ఇందు కోసం ప్రతి రైతు బజారులో ఇద్దరు డెలివరీ బాయిస్, ప్యాకింగ్ కోసం ఇద్దరిని నియమిస్తారు.

సేవే మార్గం.. ‘శ్రీసమాజ’ ధ్యేయం

ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు.. అండగా మేమున్నామని నిలుస్తున్నారు. కొందరు లారీ డ్రైవర్లు సంఘటితంగా సేవా మార్గంలో సాగిపోతూ సమాజ సేవలో తరిస్తున్నారు. కష్టాల్లో ఉన్నవారికి శ్రీసమాజ సేవా సంఘం అన్నలా ఆదరిస్తోంది. తమవంతు సాయం చేస్తోంది.

మండవల్లి (కైకలూరు) : లారీ డ్రైవర్లు సంఘటితంగా ఏర్పడి సేవలో సాగిపోతున్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన దేవగళ్ల సత్యనారాయణ కష్టాల్లో ఉన్న ఆర్తులకు సాయం చేయడం అలవాటుగా మార్చుకున్నాడు. దీంతో ఐదేళ్ల క్రితం శ్రీసమాజ సేవా సంఘం అనే సంస్థను ఏర్పాటు చేశారు. దీని ద్వారా బ్లడ్ బాటిళ్ల సరఫరా, నడవలేని వారికి వాకర్స్, దివ్యాంగులకు వీల్‌చైర్స్, అగ్ని ప్రమాద బాధితులకు వంట పాత్రలు, దుస్తుల పంపిణీ, చలికాలంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. అతను చేస్తున్న సేవా దృక్పథానికి ఆకర్షితులై పలువురు ఈ మార్గంలోకి వచ్చారు. అమలాపురానికి చెందిన గొవ్వాల గోపి, రాజమండ్రికి చెందిన గరగ శ్రీను, పాలకొల్లుకు చెందిన గూడవల్లి గంగయ్య, పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురానికి చెందిన వేముల కిరణ్‌కుమార్, రాజమండ్రికి చెందిన కడియం మధు స్పందించి శ్రీసమాజ సేవా సంఘంలో చేరారు.



రాజమండ్రిలో వాకర్ వితరణగా ఇస్తున్న శ్రీసమాజ సభ్యులు (ఫైల్)

దీంతో అప్పటి నుంచి ఎవరికైనా ఏదైనా సమస్య వచ్చినా ఈ సంఘం అక్కడికి చేరి వీలైనంత సాయం అందిస్తున్నారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారు 81066 53638 అనే నంబరుకు ఫోన్ చేస్తే ఉచితంగా రక్తం అందిస్తామని సంస్థ కన్వీనర్ సత్యనారాయణ తెలిపారు.

Education

■"ONE SITTING" COMPLETE B.Tech, DIPLOMA, Ph.D., L.L.B., D/B Pharma, Any DEGREE, P.G., 10th, INTER in 6MONTHS. ✆ : 9014122266 [B-581145]

■**Kids Special Education :** మీ పిల్లలకు చదవటం, వ్రాయటం, లెక్కలు గుర్తుపెట్టు కోవడం, వారికి ఏకాగ్రతను నేర్పబడును. డోర్నక ల్ రోడ్, VJA-2 ✆ 95333 36419 [B-884471]

■**Inter/Degree one sitting** Direct 10th B.E.,B.Tech., M.C.A., M.B.A.,B.Ed., M.Ed., B.A., B.Com.,Diploma & P.G. Cont : 81848 04474, 95738 86603. [P-73]

ONE SITTING

■**Inter Failed Students Study 3 Yrs** Degree in Hotel Management Practical Oriented Course. Lakhs of Jobs for Spot Admissions. ✆ 88855 47887. [B-599075]

HOME TUTIONS

■ప్రత్యూష హోమ్ ట్యూషన్స్: LKG to PG B.Tech, EAMCET, NEET, JEE, IIT, CA, CPT, GRE E&H కంప్యూటర్స్ ఆల్ హోమ్ ట్యూటర్స్‌కు ✆ 0866-6535749, 92900 05677 [B-599192]

Real Estate

FLAT FOR SALE

■విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతిదగ్గరలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్‌లోను, అన్ని సౌక ర్యాలతో అమ్మకం. సంప్ర. ✆ 96403 08635 [B-461]

■**SFT 2,800/లకే** ఇంటర్నేషనల్ Airport (VJA) IT Park వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్టనర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్దంగా కలవు. ✆ 94401 20033, 73372 43565 [B-1106]

HOUSE FOR SALE

■యనమలకుదురు శివపార్వతినగర్ 3వ రోడ్డులో 800 Sft. లో గ్రూప్ హౌస్‌లు అమ్మకానికి కలవు. ✆ 98856 74494, 8143 555 360 [B-01]

PLOT FOR SALE

■కంచికచర్ల ఊరులో ఇళ్ళ ప్రక్కన చ॥గ॥ 5,500/- మాత్రమే మరియు మైలవరం హైవే ప్రక్కన ఇళ్ళ మధ్యలో చ॥గ॥ 2,500/- సంప్ర ✆ 89197 42927 [B-454]

■విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 96031 45395 [B-386]

ARCHITECH/ENGINEERS

■ఆన్‌లైన్ బిల్డింగ్ ప్లాను & అప్రూవల్స్ కార్పొరేషన్/CRDAపరిధిలో ఆన్‌లైన్‌అప్రూవల్ చేయించబడును. వాస్తు చూడబడును. Ln.N. సుధాకర్, Govt. ఆథరైజ్డ్ టెక్నికల్ పర్సన్ ✆ 93973 41745 [B-447]

Services

■**LED, LCD, ఫ్రిజ్‌లు, ACలు** అన్ని కంపెనీలు, సీనియర్ టెక్నీషియన్లతో మీ ఇంటి వద్దనే సర్వీస్ చేయబడును. స్పెషలిస్ట్ : LED, LCDలు, సోనీ ఎలక్ట్రానిక్స్ ✆ 74163 46036 [B-453]

BUSINESS OFFER



■నచ్చిన బ్రాండ్ నిత్యావసర వస్తువులు 5-30% డిస్కౌంట్ రికమెండ్ ద్వారా అధిక ఆదాయం స్టాకిస్టులు కావలెను. ✆ 85000 93298 [B-1747]

GOLD FINANCE



■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

■**Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

HEALTH CARE



■బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647, 79953 92747 [G-597359]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

PEST CONTROL



■మీఇంటి గృహోపకరణాలను చెదలు,బొద్దింకలు మరియు ఎలుకల బారినుండి రక్షించుకొనుటకు MS Pest Control వారిని సంప్ర : IPCA, ISO చే గుర్తింపు పొందిన సంస్థ. 99666 66190. [NA-9686]

BEAUTY COURSE



■5,000/- రూ॥లకే 30 రకాల అంశాలతో బ్యూటీ కోర్సు నేర్పించి, శిక్షణ ఇచ్చి, పూర్తి అయిన తరువాత స్వయంగా అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం మేమే కల్పిస్తాం ✆ 79898 94579 [B-1795]

Wanted

■ఆయాలు, ఆఫీస్ బాయిస్, ప్రముఖ స్కూల్ నందు పనిచేయుటకు వెంటనే కావలెను. పటమట, చెక్‌పోస్ట్ సెంటర్ వద్ద. సంప్ర: ✆ 93947 72624. [B-599076]

■లేడీ హెల్పర్, హిందువు, 30 సం॥లోపు 10th Pass / Fail. సీతారామపురం ఫర్నిచర్ షాపులో 10am to 8.30 pm చేయుటకు కావలెను. మంచి జీతం+ భోజనం + రూట్ పాస్. ✆ 9247288381. [B-599066]

■విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు నూజివీడు, మైలవరం, నందిగామలలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: డిగ్రీ, మంచిజీతం + ఇన్సెంటివ్స్+అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పైప్రాంతాలవారికి ప్రాధాన్యత. ✆ 83675 56999, 80961 85999 [B-572]

■ప్రముఖ **MNC** నందు **Part Time / Full Time** అవకాశం కలదు. Age 25+ ✆ 95024 56502, 95330 13191 [B-462]

■**Shop Incharge Female Inter** / Degree 18-28 Yrs. Preferably resident of Mohalraj-puram area & nearby. Details SMS only. No Calls are attended. ✆ 98481 19343 [B-1289]

■**Openings in audit firm Send** Resume to gnr2012it@gmail.com Contact : 94901 79570 [B-138]

■మచిలీపట్నంలో ప్రముఖ పిల్లల హాస్పటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన A.N.M. లేక G.N.M. నర్సులు కావలెను. ఆసక్తి కలవారు సంప్రదించండి. ✆ 08672-221528 [B-579389]

■**Wanted teachers: Eng., PS, NS, Social** for up to 10th, mostly B.Ed req., Dr. J.Frank Davis High School (E.M), Nidumolu, Movva (M) ✆ 9160123427,9052544333. [B-1788]

■ప్రముఖ కాల్‌సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG మంచి జీతం. సంప : Dial Institutions ✆ 94939 78211 [B-0062]

■స్వగృహ ఫుడ్స్‌లో పనిచేయుటకు సేల్స్‌బాయ్స్ & గర్ల్స్ కావలెను. వయస్సు : 30 సం॥లోపు , Q : 10th క్లాస్ ✆ 99498 45000 [B-1104]

■కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు లేడీ సేల్స్ మేనేజర్స్ కావలెను. Age : 18-35 yrs, (P/F Time) మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies ✆ 0866-6624959, 92462 92679 [B-451]

■**Urgently Required Telecallers for US** BPO Call Center. Note: Only Night Shift. Interview Timings 10am to 6pm. ✆ 94405 85362, 90003 27083. [B-601298]

■ఇంటి వద్దనే ఉండి చేసుకొనుటకు Part Time / Full Time Wroks కలవు. Age Limit 18-30yrs. Contact: 90526 48657, 7799529013. [B-599175]

■సిటీ ఫర్నిచర్ షాపులో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ / సేల్స్ గర్ల్స్ కావలెను. హోటల్ ఐలాపురం దగ్గర, గాంధీనగర్, విజయవాడ-3. ✆ 99661 09136. [B-884171]

■మార్కెటింగ్ రంగంలో ఒక ప్రముఖ సంస్థలో మీరు ఖాళీ సమయాన్ని కరెన్సీగా మార్చుకోవాలను కుంటున్నారా! అయితే మార్కెటింగ్ ఏజంట్స్ టీమ్‌లీడర్స్ (M/F) టెలికాలర్స్ కావలెను. ✆ 98667 71268 [B-481]

■**TMPL Solutions Require process** Associates with typing speed 40 wpm & Sales Associate for jio postpaid division min 1 yr exp. in Telecom post-paid product sale ✆ 70137 38882 [B-1239]

■**VJA సిటీలోని అన్ని ఏరియాలలో పనిచేయుటకు** సెక్యూరిటీ గార్డ్స్ & హౌస్‌కీపింగ్ స్టాఫ్, హెల్పర్స్, ఆఫీస్ బాయ్స్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 88019 53666. [B-609464]

■మీ ఇంటివద్దనే ఉంటూ రికార్డ్స్ రైటింగ్ వర్క్స్ రాస్తూ అధికంగా సంపాదించుకోండి. వారం వారం పేమెంట్స్ Qlf : 10th ఆపైన, VJA ✆ 79938 21967, 88977 64285 [B-446]

■విజయవాడ డబ్బావాలా కొరకు టూ వీలర్ కలిగిన చురుకైన యువకులు కావలెను. Part Time only. జీతం + పెట్రోల్ ✆ 7893 640 640 [B-546]

■ప్రముఖ **MNC** కంపెనీలో పని చేయుటకు యువతీ యువకులు కావలెను. వ: 18-28 Qly : 10th నుండి PG వరకు, ఆకర్షణీయమైన జీతం మరియు ఉచిత వసతి కలదు. ✆ 88854 93140 [B-517]

■ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్ర:94907 89174, 91332 95777 [G-597439]

■ఇండియన్ ఆర్మీ, నేవీ, **BSF, CRPF,** సివిల్, రైల్వే పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కొనసాగుతున్న ఎన్జీరంగా వర్సిటీ కౌన్సెలింగ్

గుంటూరు రూరల్ : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ యూనివర్సిటీ, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం సంయుక్తాధ్వర్యంలో నిర్వహిస్తున్న బీఎస్సీ ఆనర్స్ వ్యవసాయం, బీఎస్సీ ఆనర్స్ హార్టికల్చర్, బీటెక్ ఫుడ్ టెక్నాలజీ, బీవీఎస్సీ, బీఎఫ్‌ఎస్సీ కోర్సులకు నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ ప్రక్రియ మంగళవారం కొనసాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్జీరంగా వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టీవీ సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ కోర్సుల ద్వారా మంచి భవిష్యత్తును పొందవచ్చన్నారు.

అనంతరం కౌన్సెలింగ్ ప్రారంభించి ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో బీసీ సి నాన్ ఫార్మర్ కేటగిరిలో 911 నుంచి 7975 ర్యాంకుల వరకూ, ఫార్మర్ కేటగిరిలో 7980-12622 వరకూ, బీసీ డి ఫార్మర్ కేటగిరిలో 7097-8493 వరకూ, బీసీ డి నాన్ ఫార్మర్‌లో 2092-6507 వరకూ, బీసీఈ నాన్ ఫార్మర్ కేటగిరిలో 1352-9344, ఫార్మర్ కేటగిరిలో 10594-17433 వరకూ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో బీసీ సి నాన్ ఫార్మర్ కేటగిరిలో 347-7899 వరకూ, బీసీ సీ ఫార్మర్ 16256-17136 వరకూ, బీసీ డీ నాన్ ఫార్మర్ కేటగిరిలో 172-5808 వరకూ, బీసీ ఈ నాన్ ఫార్మర్ కేటగిరిలో 366-6187 వరకూ, బీసీ ఈ ఫార్మర్ కేటగిరిలో 6218-8798 వరకూ, అన్ రిజర్వ్‌డ్ నాన్ లోకల్ కేటగిరిలో బీసీ సి నాన్ పార్మర్ కేటగిరిలో 4362-7169 వరకూ, బీసీ డి నాన్ ఫార్మర్ కేటగిరిలో 900-5156 వరకూ, బీసీ డి ఫార్మర్ కేటగిరిలో 5550-7302, బీసీ ఈ నాన్ ఫార్మర్ 1124-6985 వరకూ అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించి సీట్లను కేటాయించారు. ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ డాక్టర్ శివశంకర్ పాల్గొన్నారు.

విలువిద్య క్రీడాకారిణి జ్యోతిసురేఖకు ఆహ్వానం



వడ్డేశ్వరం (తాడేపల్లి రూరల్): కె.ఎల్.యూనివర్సిటీ విద్యార్థిని, అంతర్జాతీయ విలువిద్య క్రీడాకారిణి మన్నెం జ్యోతిసురేఖ అర్జున అవార్డు అందుకునేందుకు ఈ నెల 28వ తేదీన న్యూఢిల్లీకి రావాలని కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి అధికారికంగా లేఖను అందుకుందని యూనివర్సిటీ క్రీడా విభాగం అసోసియేట్ డీన్ కాకర్ల హరికిశోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఈ కార్యక్రమంలో ఆమె అవార్డును అందుకోనందన్నారు. 30వ తేదీ ఉదయం తిరిగి వచ్చాక ఆహ్వాన వేడుకకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థిని ఎంపికపై కేఎల్‌యూ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రాజాహరీన్, ఛాన్సలర్ ఎం.రామ్మూర్తి, ఉపకులపతి ఎల్.ఎస్.ఎస్.రెడ్డి, రిజిస్ట్రార్ టి.ఉమామహేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.

రాజధాని- రాయలసీమ రైల్వే లైన్‌కు మట్టి నమూనా పరీక్షలు



జొన్నలగడ్డ సమీపంలో మట్టి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నరసరావుపేట రూరల్ : రాజధాని అమరావతికి రాయలసీమకు అనుసంధానం చేసే రైల్వే మార్గంపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందులో భాగంగా సత్తెనపల్లి- నరసరావుపేట రైల్వే మార్గాన్ని ఏర్పాటుచేసేందుకు సర్వే నిర్వహిస్తున్నారు. ట్రాక్ ఏర్పాటు చేసే మార్గంలో మట్టి నమూనాలను సేకరించే పనిని ప్రస్తుతం చేపట్టారు. నరసరావుపేట సమీపంలోని జొన్నలగడ్డ, ఇస్సప్పాలెం ప్రాంతాల్లో గత రెండు రోజులుగా ఇంజినీర్లు సర్వే చేపట్టి మట్టి నమూనాలను సేకరిస్తున్నారు. ఈ మార్గంలోని వాగులు, చెరువులు, కాలువలు ఉన్న ప్రాంతాల్లో ఈ మట్టిని సేకరిస్తున్నారు. భూమి గట్టితనాన్ని బట్టి ట్రాక్‌కు అవసరమైన వ్యయాన్ని అంచనా వేయనున్నారు. గత రైల్వే బడ్జెట్‌లో రాయలసీమకు రాజధానిని అనుసంధానం చేసే మార్గం పనుల సర్వేకు పాలనాపరమైన అనుమతి లభించింది. అమరావతి నుంచి పెదకూరపాడు వరకు, సత్తెనపల్లి నుంచి నరసరావుపేట వరకు నూతనంగా రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందుకోసం భూములను సేకరించాల్సి ఉంది. ఎంత భూమి అవసరం, ఎక్కడెక్కడ వంతెనలు, లోలెవల్ బ్రిడ్జిలు, ఓవర్ బ్రిడ్జిలు అవసరమవుతాయో అంచనా వేసి నివేదిక రూపంలో రైల్వే శాఖకు అందించనున్నారు. ఈ అంచనాల ఆధారంగానే బడ్జెట్‌లో నిధులను కేటాయించే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

మేమింతే.. మా దందా తీరింతే..!

- కొండపై నిర్మాణం జరగాలంటే మామూలు ఇవ్వాల్సిందే
- 'జ్యోతి' ఉండగానే నాలుగు రాళ్లు వెనకేసుకునే ప్రయత్నం
- ప్రభుత్వ స్థలాలతోపాటు కొండలనూ వదలని అధికార పార్టీ నాయకులు



చంద్ర రాజేశ్వరరావు నగర్‌లో అధికార పార్టీ కార్పొరేటర్ జ్యోతి భర్త రత్నాకర్ ధ్వంసం చేయించిన ఇల్లు

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు) :

నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ, కార్పొరేషన్ స్థలాలను కబ్జా చేస్తున్న అధికార పార్టీ నాయకులు కొండలను కూడా వదలడం లేదు. ఈ కొండలు నగరానికి నడి బొడ్డున ఉండటం, విద్యుత్, తాగునీరు, మెట్లు వంటి సౌకర్యాలు ఉండటంతో పేద, మధ్యతరగతి ప్రజలు కొండలపై నివసించేందుకు మొగ్గుచూపుతున్నారు. ఒక వేళ కొండలపై ఉన్న ఇళ్లను ప్రభుత్వం తొలగించినా, పక్కా ఇళ్లు కట్టిస్తుందని భావిస్తున్నారు. వారి అవసరాన్ని అధికార పార్టీ నాయకులు సొమ్ము చేసుకుంటున్నారు. కొండ ప్రాంతాల్లోని టీడీపీ కార్పొరేటర్లు, వారి కుటుంబసభ్యులు కొండ ప్రాంతాలను ఆక్రమించుకుని విక్రయించే వ్యాపారాలకు తెర లేపారు. సెంటు భూమిని రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు విక్రయిస్తున్నారు. కార్పొరేషన్ రెవెన్యూ విభాగం నుంచి ఆ భూమికి ఆస్తి పన్ను వేయించి, రశీదు కూడా అందచేసే బాధ్యత కూడా వారే తీసుకుంటున్నారు. తాజాగా ఏడో డివిజన్ కార్పొరేటర్ దోమకొండ జ్యోతి భర్త దోమకొండ రత్నాకర్ స్వయంగా చంద్ర రాజేశ్వరరావునగర్‌లోని కొండపై చంద్రమౌళి నిర్మించిన ఇంటికి వెళ్లి దగ్గర ఉండి మరీ తన అనుచరులతో కూల్చివేయించారు. ఈ స్థలం ఎవరిదనే విషయమై విద్యాసాగర్, చంద్రమౌళికి మధ్య రెండేళ్లుగా వివాదం జరుగుతోంది. వివాదం ప్రీలిటిగేషన్ క్యాంపులో తేలకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని అధికారులు సూచించారు. 'విద్యాసాగర్‌కు రూ.2 లక్షలు ఇస్తే స్థలం నీదవుతుందంటూ రత్నాకర్ నన్ను తన కార్యాలయానికి పిలిపించుకుని చెప్పారు. అంత డబ్బు ఇవ్వలేనని చెప్పడం వల్లే నా ఇంటిని కూల్పించారు' అని చంద్రమౌళి చెబుతున్నారు. చంద్రమౌళి తండ్రి కుమార్ తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తే కావడం గమనార్హం.

స్థలం కనిపిస్తే పాగా..

సున్నపుబట్టీల సెంటర్‌లోని గుంటూరు బాపనయ్య నగర్ సమపంలోని కొండ సమీపంలో ఉన్న 300 గజాల స్థలాన్ని తెలుగుదేశం పార్టీ డివిజన్ స్థాయి నాయకుడు ఆక్రయించుకుని షెడ్డు నిర్మించి, నలుగురి పేరుతో ఆస్తి పన్ను వేయించారు. అక్కడ రెవెన్యూ స్థలం ఖాళీగా ఉందని తెలుసుకున్న అధికార పార్టీ నాయకులు అధికారంలోకి వచ్చిన వెంటనే తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీచడనట్లుగా వ్యవహరించారు. క్రీస్తురాజపురం పెద్దబావి సెంటర్‌లో కొండ పైభాగంలో రెండు చోట్ల రెండు సెంట్ల చొప్పున ఆక్రమించుకుని పన్నులు కూడా వేయించారు. గుణదల గంగిరెద్దుల దిబ్బ ప్రాంతంలో గత ఏడాది అధికార పార్టీకి చెందిన కొంత మంది నాయకులు అర్ధరాత్రి వేళ కొండను చదును చేసి ఇళ్ల నిర్మాణం చేస్తున్నారనే సమాచారం రావడంతో రెవెన్యూ అధికారులు వెళ్లి అడ్డుకున్నారు. నిర్మాణ సామగ్రిని స్వాధీనం చేసుకుని, ఆక్రమణకు పాల్పడిన 12 మందిని మాచవరం పోలీసులకు అప్పగించారు. అయితే ఆ కేసులో ఎవరిపైనా ఇప్పటి వరకూ చర్యలు లేవు.

శ్మశాన స్థలాన్నీ వదల్లేదు

నగరంలోని 14 దళిత పేటలకు సంబంధించి రామలింగేశ్వరనగర్‌లో సర్వే నంబరు 43లోని రెండున్నర ఎకరాల స్థలాన్ని 2007 సంవత్సరంలో కార్పొరేషన్ ఏకగ్రీవంగా తీర్మానం చేసి దళిత శ్మశాన వాటికకు కేటాయించింది. శ్మశాన వాటిక అభివృద్ధికి నిధులు కూడా కేటాయించింది. ఆ సమీపంలోనే ఉండే కొందరి కన్ను ఈ స్థలంపై పడింది. తమకు ఈ స్థలాన్ని అప్పగింగే హామీతో వారు తెలుగుదేశం పార్టీలో చేరారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఆ స్థలాన్ని శ్మశానానికి ఇవ్వడం కుదరదని, మరో స్థలాన్ని కేటాయిస్తామని దళిత సంఘాల నాయకులతో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మేయర్ కోనేరు శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ నివాస్ పలుదఫాలుగా చర్చలు జరుపుతూనే ఉన్నారు.

3,602 టిక్కీల మిర్చి కొనుగోలు

నందిగామ :

స్థానిక ఏఎంసీ ఆవరణలో మంగళవారం మిర్చి కొనుగోళ్లు కొనసాగాయి. వివిధ గ్రామాల నుంచి రైతులు సుమారు 5 వేల టిక్కీలకు పైగా తీసుకురాగా 3,602 టిక్కీలను వ్యాపారులు కొన్నారు. అత్యధిక ధర రూ.7,750 వేలు, అత్యల్ప ధర రూ.3,650 చొప్పున లభించాయి. మొత్తం 90 మంది రైతులు మిర్చిని తీసుకురాగా 60 మందికి చెందిన మిర్చిని వ్యాపారులు కొనున్నారు. 16 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

27న ఉపరాష్ట్రపతి రాక

ఉంగుటూరు (గన్నవరం) :

మండలంలోని ఆత్కూరు గ్రామంలో ఉన్న స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఈ నెల 27న జరిగే వైద్య శిబిరానికి ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. వైద్య శిబిరాన్ని వెంకయ్యానాయుడు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్‌లో జరుగతున్న ఏర్పాట్లను కలెక్టరు లక్ష్మీకాంతం, ఆర్‌డీవో రంగయ్య తదితరులు పరిశీలించారు. వైద్యశిబిరానికి హాజరయ్యే వారికి ఎటువంటి ఇబ్బందులూ ఎదురవకుండా చర్యలు తీసుకోవాలని ట్రస్ట్ సభ్యులకు సూచించారు. జేసీ–2 మార్కండయేలు, ఉంగుటూరు తహసీల్దార్ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవల విస్తృతానికి చర్యలు



రాష్ట్ర రెడ్ క్రాస్ ప్రతినిధులతో సమావేశమైన కలెక్టర్

విజయవాడ : జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు విస్తృత పరిచేం దుకు చర్యలు చేపడతామని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ రేచల్ చటర్జీ (రిటైర్డ్ ఐఏఎస్) జనరల్ సెక్రటరీ ఎస్.బాలసుబ్రమ్మణ్యం (రిటైర్డ్ ఐఏఎస్) జిల్లాలో రెడ్‌క్రాస్ సంస్థ బలోపేతంపై కలెక్టర్‌తో మంగళవారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూత్ రెడ్‌క్రాస్, జూనియర్ రెడ్‌క్రాస్‌లను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. అన్ని కళాశాలల్లో జూనియర్ రెడ్‌క్రాస్ సంస్థలు పనిచేసేలా ఇప్పటికే అన్ని కళాశాలల యాజమాన్యాలకు ఆదేశాలు జారీచేశామన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ కార్యాలయానికి కావాల్సిన స్థలం మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకును బలోపేతం చేసేందుకు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద నిధులు రాబట్టేందుకు కృషి చేస్తామని వివరించారు. ఇప్పటికే జిల్లాలోని తహసీలార్లు అందరికీ రెడ్ క్రాస్ సంస్థకు నిధుల సేకరించేలా సూచనలు ఇచ్చామన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ అధక్షుడు డాక్టర్ ఎ.శ్రీధర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఇండ్ల రవి, విజయవాడ ఆర్డీఓ హరీష్, తహసీల్దార్ ఆర్.శివరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు స్థలాలు కేటాయించండి : కలెక్టర్

విజయవాడ : జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు స్థలాలను గుర్తించాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి అవసరమైన భూములు గుర్తింపుపై సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 3,812 అంగన్‌వాడీ కేంద్రాలకు 2722 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయని తెలిపారు. మిగిలిన 1090 అంగన్‌వాడీ కేంద్రాలకు స్థలాలను తక్షణమే గుర్తించాలని రెవెన్యూ డివిజినల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అన్న అమృత హస్తం పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించి రక్తహీనతను నివారించి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో ఎం.వేణుగోపాల రెడ్డి, విజయవాడ ఆర్డీఓ ఎస్.హరీష్, డీపీఓ ఆనంద బాబు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ కె.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

శారద డిగ్రీ కళాశాలలో ఆర్జేడీ ఆకస్మిక తనిఖీలు



రిజిస్టర్లు పరిశీలిస్తున్న ఆర్జేడీ ప్రమీల

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : స్థానిక శారద డిగ్రీ కళాశాలను రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) డాక్టర్ కె.ప్రమీల మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది రిజిస్టర్లను ఆర్జేడీ పరిశీలించారు. కళాశాలలో వసతులు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లను పరిశీలించారు. తరగతి గదులు, లైబ్రరీ, లెబోరేటరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతులు జరుగుతున్న తీరు, సిలబస్‌పై ఆరా తీశారు. డిగ్రీ విద్యార్థులతో మమేకమై వారి ప్రతిభను పరీక్షించారు. అధ్యాపకులతో సమావేశమై సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.సాంబశివరావు విద్యార్థులకు మినరల్ వాటర్ అందిస్తున్న విషయాన్ని ఆర్జేడీకి వివరించారు. కళాశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

నియామక పత్రాలు ఇచ్చారు - జీతం మరిచారు



ఎస్ఎస్ఏ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు

చిలకలపూడి (మచిలీపట్నం) : సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లకు పునర్నియామక పత్రాలు ఇచ్చారని, జీతాలు మాత్రం ఇవ్వడం లేదని ఇన్‌స్ట్రక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్‌ఎన్ దేవేంద్రరావు ఆరోపించారు. ఎస్ఎస్ఏ కార్యాలయం వద్ద పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా దేవేంద్రరావు మాట్లాడుతూ ఎస్ఎస్ఏ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ జిల్లా ప్రాజెక్టు అధికారి బకాయి వేతనాలు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని విమర్శించారు. మే 3 నుంచి జూన్ 11వ తేదీ వరకు బకాయి వేతనాలు చెల్లించాల్సి ఉందన్నారు. బకాయి వేతనాలు చెల్లించి ప్రతి నెలా ఒకటో తేదీన చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఆర్ట్, క్రాఫ్ట్, పీఈటీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. మహిళా సిబ్బందికి వేతనంతో కూడిన 180 రోజులు ప్రసూతి సెలవును మంజూరు చేయాలని కోరారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే బుధవారం నుంచి రిలే దీక్షలు చేపడతామని దేవేంద్రరావు హెచ్చరించారు. సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.మల్లికార్జునరావు, కోశాధికారి ఎన్.పద్మావతి, జి.లత, వై.ఏసుబాబు పాల్గొన్నారు. సీఐటీయూ నాయకులు చౌటుపల్లి రవి, మాదాల వెంకటేశ్వరరావు మద్దతు తెలిపారు.

స్వరాజ్ మైదాన్ రైతుబజార్/ కేఆర్ మార్కెట్
కూరగాయల ధరలు

కూరగాయలు – కేజీలలో	రైబ	కామా			
టమాటా (నాటు)	37	46	ములగ పెద్దది/ చిన్నది	6/5.00	5/4
వంగ (గులాబి)	24	29	ఆకుకూరలు 1కట్ట	2	05
వంగ (గుండ్రం)	18	25	కంద	25	25
బెండ	15	23	బీట్‌రూట్	22	25
పచ్చిమిర్చి సన్నం	13	28	కీరదోస	20	20
బజ్జిమిర్చి	20	27	బీన్స్	58	68
కాకర	12	20	కాప్సికం	47	52
బీర	14	18	అలచంద	18	–
కాలీఫ్లవర్–హైబ్రీడ్	25	–	చింతకాయలు	55	–
కాలీఫ్లవర్ పెద్దది, చిన్నది	20	–	బూడిద గుమ్మడి	16	40
క్యాబేజి	18	19	కూరగుమ్మడి	16	30
క్యారెట్	48	59	ఉసిరి	40	–
దొండ	18	20	విడిగోంగూర	40/50	40
బంగాళదుంపలు	13	18	చిలకడ దుంప	25	30
ఉల్లిపాయలు	22	25	నిమ్మకాయలు,పెద్దవి/చిన్నవి (12)	14/16	30/28
గోరుచిక్కుళ్లు	20	28	బొప్పాయి	22	–
దోస	10	15	కొత్తిమీర కట్ట పెద్దది/చిన్నది	10/5	6/10
సొర పెద్దది/చిన్నది	8/7	7/6	పుదీనా– 1 కట్ట	3/7	10
పొట్ల..పెద్దది/ చిన్నది	10/12	10	ముల్లంగి –1కి	8	6
అరటి..పెద్దది/ చిన్నది	7/8	6/5	పచ్చిమామిడి పెద్దది/చిన్నది	6/8	10/8.00
చిక్కుళ్లు నాటు	38	36	వేరుశనగ కాయలు (పచ్చివి)	58	-
చామదుంప	25	35	కొబ్బరికాయ పెద్దది/చిన్నది	14/16	12/15
			స్వీట్ కార్న్ (1)	7/8	–
			అల్లం–కేజీ	66	70

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అస్సాం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అస్సాం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అస్సాం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలచ్పాలా
3) రావి – రోహతాంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అస్సాం
2) అస్సాం, మేఘాలయ
3) అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంబే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూని' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నది తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుధియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం లోని 'శిహవా' ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రహ్మణి

44. అస్సాంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బందార్ పుంచ్ శిఖరం
2) జనసావో కొండలు
3) వరాహ పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. 'నాళ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధు
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these





9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5(x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x(x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y(5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$ ***Ans: e***

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
∴ C = 1000
∴ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$ ***Ans: d***

7. A ⇒ $\frac{1}{3}$rd work in 4 days
A ⇒ total work in
3 × 4 = 12 days.
B ⇒ $\frac{1}{6}$th work in 3days
B ⇒ total work in
6 × 3= 18 days
C ⇒ half the work in 5 days
C ⇒ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days. ***Ans: c***

8. (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% ⇒ 12,160
Principle ⇒ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
∴ 27% ⇒ 3375
Principle ⇒ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***

10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituting eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal. ***Ans: d***

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$ ***Ans: a***

12. 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***

13. A : B
3 × 4 : 5 × t
Profit ratio = $\frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
∴ x = Rs.500/- ***Ans: c***

15. 6 7 16 51 208 **?=1045** 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
∴ ? = (208 + 1) × 5 = 1045 ***Ans: a***

16. 3 5 8 12 17 **? = 23** 30
+2 +3 +4 +5 +6 +7
∴ ? = 17 + 6 = 23 ***Ans: e***

17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
$64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
$216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
∴ ? = 5^3 = 125 ***Ans: c***

18. 4 6 12 **?=30** 90 315 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
∴ ? = 12 × 2.5 = 30 ***Ans: d***

19. 18 21 16 **23** 12 25 ?=8
+3 -5 +7 –11 +13 –17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
∴ ? = 25 – 17= 8 ***Ans: b***

కృష్ణాజిల్లా | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

తప్పెటగుళ్లు కళాకారుల ప్రదర్శన



జానపదం జనజీవన వేదం..
జానపదం జనపదం..
సజీవ స్రవంతి.. తెలుగు వారి
కళావైభవాన్ని దశదిశలా చాటిన
కళారూపాలు.. విచిత్ర వేషాలు..
తప్పిట గుళ్లు..వీరభద్ర అవతారం..
ఊగిపోతున్న పులివేషాలు..
ఒకటేమిటి దశావతారంలా
కళాకారులు ప్రదర్శించిన అంశాలు
జయహో జానపదం అనిపించాయి.

జయహో జానపదం

ఏపీ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ జానపద దినోత్సవం

కళారూపాలతో ఆకట్టుకున్న కళాకారులు

విజయవాడ కల్చరల్ : ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ జానపద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు గంటల పాటు నిర్వహించిన జానపద జాత మనోహరంగా సాగింది. అటు శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఆయా ప్రాంతాల వైభవాన్ని చాటే జానపద కళారూపాలను ప్రదర్శించిన తీరు ఆకట్టుకుంది. ముందుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు తమ ప్రదర్శనలతో బీఆర్‌టీఎస్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముందు చిన్నారులు నడువగా, కళాకారులు తమ ప్రదర్శనలతో పాల్గొన్నారు.

అలరించిన ప్రదర్శనలు

నెమలికి నేర్పిన నడకలివీ అంటూ వైజాగ్‌కు చెందిన బాబ్జి బృందం నెమలి నృత్యాని ప్రదర్శించింది. శ్రీకాకుళం ప్రాంత జానపద కళారూపం తప్పెట గుళ్లు, కృష్ణాజిల్లా ముదినేపల్లికి చెందిన శంకర్ బృందం డప్పులు, తూర్పు గోదావరి జిల్లా కళాకారుల గరగలు, విజయవాడకు చెందిన కళాకారుల పులివేషాలు భేతాళ నృత్యాలు, విశాఖపట్నానికి చెందిన కళాకారులు బుట్టబొమ్మలు, ఓబులయ్య బృందం కథాకళి, మైదుకూరుకు చెందిన బండారం ఆంజనేయులు బృందం పిచ్చుకుంట్లు కథ రూపాలతో అలరించారు.



మేఘాల చాటు మామా.. మురిపెంచావే మామా అంటున్న వై.అనురాధ బృందం



ర్యాలీలో కేరళ కథాకళి నృత్య కళాకారులు

కనువిందు చేసిన నృత్యాలు

నగరానికి చెందిన పలువురు నాట్యాచార్యులు తమ బృందాలతో జానపద నృత్యాలను ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ కూచిపూడి యూత్ అంబాసిడర్ అంబిక బృందం మన పండుగలు అంశాలను మనోహరంగా నర్తించారు. సప్తా శివకుమార్ బృందం పల్లె ప్రాంతాల్లో కనిపించే జడ కోలాటం, ఉమామహేశ్వర పాత్రుడు తమిళనాడులో ప్రసిద్ధి చెందిన నాట్యం కరగ నృత్యం, నాట్యాచార్యులు శైలశీ, పద్మశ్రీ హేమంత్, జీపీకుమార్, త్రినాథాచారి తమ బృందాలతో పలు జానపద నృత్యాలను ప్రదర్శించి కనువిందు చేశారు. కార్యక్రమాలను భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ డి.విజయభాస్కర్ ప్రారంభించారు. అతి ప్రాచీనమైన కళారూపాలను కాపాడుకోవాలని సూచించారు. భాషా సాంస్కృతిక శాఖ కళావైభవానికి కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర నాటక కళాసమతి వ్యవస్థాపకుడు కె,లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

కళాకారులు ఫుల్.. ప్రేక్షకులు నిల్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమం ప్రేక్షకులు లేక వెలవెలబోయింది.కళాకారులు, నాట్యాచార్యులు, వారి చిన్నారులు తప్ప మరెవరూ కనిపించలేదు. దీనితో పాటు ప్రేక్షకులకు ముందుగా సమాచారం ఇవ్వకపోవటం పెద్దలోటుగా కనిపించింది.



బేతాళ నృత్య కళాకారుడి ఉగ్రరూపం



కరగం నృత్యం ప్రదర్శిస్తున్న కళాకారులు

పేదల అన్నపూర్ణగా రాజన్న క్యాంటీన్

వంద రోజులు పూర్తి చేసుకున్న 'రూ.4కే భోజనం'



రాజన్న క్యాంటీన్ వద్ద భోజనం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ మునగాల మల్లేశ్వరరావు తదితరులు

మంగళగిరి : పేదవాడు ఆకలితో అలమటించకూడదన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయాన్ని నెరవేర్చేందుకు ఆయన బాటలో నడుస్తున్న మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే) పట్టణంలో స్థాపించిన రూ.4కే భోజనం రాజన్న క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తూ ముందుకు సాగిపోతోంది. మంగళవారంతో వంద రోజులు పూర్తి చేసుకుంది. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన 2014 మే 14ను స్మరించుకుంటూ ఎమ్మెల్యే ఆర్కే ఈ ఏడాది మే 14 నుంచి రాజన్న క్యాంటీన్ పేరుతో పేదలకు రూ.4కే భోజనం అందిస్తున్నారు. కూర అన్నం, పెరుగు అన్నం, కోడిగుడ్డు, వడియాలు, తాగునీటి ప్యాకెట్ ఇస్తున్నారు. రోజూ 500 మందికిపైగా భోజనం స్వీకరిస్తున్నారు. రాజన్న క్యాంటీన్ పేరుతో మొబైల్ వ్యానులో ప్రతి రోజు మధ్యాహ్నం 12 గంటలకు వచ్చే భోజనం వాహనం కోసం పేదలు ఎదురు చూస్తుండడం విశేషం.

రేడియాలజీ వైద్య విద్యార్థులకు అభినందన



వైద్య విద్యార్థులతో రేడియాలజీ వైద్యులు

గుంటూరు మెడికల్ : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రి రేడియాలజీ పీజీ వైద్య విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ సత్తా చూపించారు. తిరుపతిలో ఈ నెల 19, 20 తేదీలలో ఇండియన్ రేడియోలాజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ ఏపీ చాప్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో గుంటూరు రేడియాలజీ పీజీ ఫైనల్ ఇయర్ వైద్య విద్యార్థులు డాక్టర్ రేమెళ్ళ వేణుగోపాల్ పేపర్ ప్రజెంటేషన్‌లో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి గెలుచుకున్నారు. సిటిస్కాన్ కొలనోస్కోపీ ఉపయోగించి పెద్దపేగుల్లో వచ్చే క్యాన్సర్, పాలిప్స్, స్ట్రిచ్చర్స్ తదితర వ్యాధులను ఏ విధంగా నిర్ధారిస్తారనే విషయాలను వివరించారు. రేడియాలజీకి చెందిన మరో ఫైనల్ ఇయర్ వైద్య విద్యార్థి డాక్టర్ బత్తుల భాస్కర్ రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో తృతీయ బహుమతి గెలుచుకున్నారు. రాష్ట్రస్థాయిలో తమ సత్తా చాటి ఆస్పత్రికి పేరు తెచ్చిన పీజీ వైద్య విద్యార్థులను మంగళవారం రేడియాలజీ వైద్య విభాగాధిపతి డాక్టర్ పార్వతీశ్వరరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ మంజుల, డాక్టర్ చిటితోటి కిషోర్‌కుమార్, డాక్టర్ అంకమ్మరావు, డాక్టర్ కీర్తి ఇతర వైద్యులు, వైద్య విద్యార్థులు అభినందించారు.


ఘరానా మోసగాడి అరెస్టు



నిందితుడు అబ్దుల్ బారీ

తాడేపల్లి రూరల్ : నిరుద్యోగ యువతను నమ్మించి పెద్ద పెద్ద ఫైనాన్స్ కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆధార్ కార్డులు, పాస్‌పోర్టు ఫొటోలు తీసుకొని, ఫైనాన్స్ కంపెనీల్లో గృహోపయోగ వస్తువులనుకొని మోసం చేసిన ఘరానా మోసగాడైన అబ్దుల్ బారీని సోమవారం పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. పోలీసుల కథనం ప్రకారం... తాడేపల్లి పట్టణ పరిధిలోని ఆర్‌ఎంఎస్ కాలనీ, ముగ్గురోడ్డు తదితర ప్రాంతాలలో 25 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వారి వద్ద నుంచి ఆధార్ కార్డులు, ఐడీ కార్డులు, పాస్‌పోర్టు ఫొటోలు తీసుకొని విజయవాడలోని పెద్ద పెద్ద ఫైనాన్స్ కంపెనీలైన బజాజ్, క్యాపిటల్, ఫోర్డ్ లాంటి సంస్థలలో బాధితుల పేరుతో గృహోపయోగకర వస్తువులు అబ్దుల్ బారీ తీసుకొన్నాడు. అనంతరం బాధితులకు సదరు ఫైనాన్స్ కంపెనీ నుంచి నోటీసులు రావడంతో అసలు విషయం బయటకు వచ్చింది. దాంతో బాధితులందరూ పోలీసులను ఆశ్రయించారు. బజాజ్ ఫైనాన్స్, క్యాపిటల్ టవర్స్ రికవరీ ఎగ్జిక్యూటివ్‌ల సహకారంతో బాధితుల ఫిర్యాదు మేరకు అబ్దుల్‌బారీని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు తాడేపల్లి పోలీసులు తెలిపారు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?


ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి

పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మల్లో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



ఎయిమ్స్ నిర్మాణం వేగవంతం

- గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు హర్షణీయం
- తాడికొండ ఆర్‌హెచ్‌సీ ప్రారంభోత్సవంలో కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా

తాడికొండ రూరల్ :

ఎయిమ్స్ ఏర్పాటులో ఉన్న అవాంతరాలను తొలగించి, ఏడాదిలోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. తాడికొండలో మెడికల్ కళాశాల అనుబంధంగా రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కోన శశిధర్, మంత్రి కామినేని శ్రీనివాస్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజులతో కలిసి నూతనంగా నిర్మించిన ఆరోగ్య కేంద్రం, విద్యార్థినీ, విద్యార్థుల వసతి గృహాలు, సమావేశ మందిరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కళాశాలలకు అనుబంధంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందుకు రూరల్ హెల్త్ సెంటర్‌ల ఏర్పాటు హర్షణీయమన్నారు.

నీట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయం పరిష్కారానికి కృషి.: మంత్రి కామినేని

నీట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేసేందుకు కృషి చేస్తామని కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా హామీ ఇచ్చారని రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఫాతిమా మెడికల్ కళాశాలలో చదివే విద్యార్థులకు అన్యాయం



ఆర్‌హెచ్‌సీ భవనాలను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జగత్ ప్రకాష్ నడ్డా, రాష్ట్ర మంత్రి కామినేని

జరగకుండా వారికి అండగా ఉండి కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వ, లేదా ప్రైవేటు కళాశాలల్లో చేర్చాలా అనే దానిపై ఆలోచించి తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్, రాష్ట్ర వైద్య సేవలు మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ లక్ష్మీపతి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ జి.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ ఫర్నికుమార్, ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌వో రమేష్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్యాం కిషోర్, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు బండ్లమూడి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ గైర్హాజరు

తాడికొండలో ప్రారంభించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రం నూతన భవనాల ప్రారంభోత్సవం కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ గైర్హాజరయ్యారు. ఎమ్మెల్యేకు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే కార్యక్రమం ఖరారు చేయడంతో పాటు ముందురోజు రాత్రి చెప్పడంతో ఆయన కోపగించుకున్నట్లు సమాచారం. దీంతో ఆయనతో పాటు స్థానిక ఎంపీపీ, పలువురు టీడీపీ నాయకులు కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. జెడ్పీ ఉపాధ్యక్షుడు వడ్లమూడి పూర్ణచంద్రరావుతో పాటు సర్పంచ్ మాత్రమే కార్యక్రమానికి హాజరు కావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. టీడీపీలో ఎక్కువ శాతం క్యాడర్ గైర్హాజరైనా, వడ్లమూడి, ఆయన అనుచరులు రావడంపై పలువురు ఆసక్తికరంగా చర్చించుకోవడం గమనార్హం.

సీఎం ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కేంద్రమంత్రి

గుంటూరు ఈస్ట్ : నగరంలోని శ్రీనివాసరావు తోట 60 అడుగుల రోడ్డులో ఉన్న ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రాన్ని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జె.పి.నడ్డా మంగళవారం సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలు పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల రెడ్డి ,హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రాష్ట్ర కమిషనర్ సుజాతశర్మ, ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ అరుణకుమారి, రాష్ట్ర ప్రోగ్రాం మేనేజర్ వాసుదేవరావు, రాష్ట్ర ప్రోగ్రాం అధికారి డాక్టర్ రమేష్ ,అపోలో హాస్పటల్స్ వైస్ ప్రెసిడెంట్ రంగా సుధాకర్ డీఎంఓ ఉదయ్, జేసీ -2 వెంకటేశ్వర్లు, కమిషనర్ అనురాధ, జిల్లా వైద్య శాఖ ఇన్‌చార్జ్ అధికారి డాక్టర్ రమేష్ హాజరయ్యారు.

దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మోదీ

కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా

గుంటూరు రూరల్ : ప్రధాన మంత్రి మోదీ సారథ్యంలో భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. నగరంలోని హిందూ ఫార్మసీ కళాశాలలో బీజేపీ అర్బన్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన సంకల్ప సిద్ధి నవ భారత నిర్మాణం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రస్తుతం అమలు జరుగుతున్న పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వానికి చెందినవేనన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రానికి ఆరోగ్య పథకాల కింద రూ.900 కోట్ల నిధులు ఇచ్చిందన్నారు.

రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయింది : ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం నార్త్ ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్‌రాజు మాట్లాడుతూ ఒక పక్క మోదీ అవినీతి రహిత దేశంగా దేశాన్ని తయారు చేసేందుకు నిరంతరం కృషి చేస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అవినీతి రోజురోజుకు పెరిగిపోతూ ఉందని వాపోయారు. వైజాగ్‌లో ఇప్పటికే పలు కుంభకోణాలను బయటకు తీశానని, మరిన్ని త్వరలో తీస్తానన్నారు. తొలుత హిందూ ఫార్మసీ కళాశాలలో ఏర్పాటుచేయనున్న ధన్వంతరి డ్రగ్ టెస్టింగ్ లేబొరేటరీకి కేంద్ర మంత్రి నడ్డా శంకుస్థాపన చేశారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు మన్నవ రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జయ ప్రకాష్ నడ్డా పక్క మంత్రి కామినేని శ్రీనివాస్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

జ్ఞాన సముపార్జన ద్వారానే నూతన ఆవిష్కరణలు

ఏ.పి.స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో కె.వి.సత్యనారాయణ



మాట్లాడుతున్న ఏ.పి.స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో కె.వి.సత్యనారాయణ

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): విద్యార్థులు జ్ఞానసముపార్జన ద్వారానే నూతన ఆవిష్కరణలు చేయడం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) సీఈవో కె.వి.సత్యనారాయణ అన్నారు. పి.బి.సిద్ధార్థ ఆడిటోరియంలో మంగళవారం ఉదయం ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ అంశంపై రెండు రోజుల పాటు జరిగే జాతీయ సెమినార్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగాభివృద్ధి కేవలం రెండు శాతమే ఉందని, అందుకు కారణం పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యం కలిగిన వారు లేకపోవడమేనని చెప్పారు. చాలా మంది విద్యార్థుల్లో ఏదో ఒక సంస్థలో చేరి ఉద్యోగం చేద్దామనుకుంటున్నారే కాని, వారే ఒక కంపెనీని స్థాపించి పదిమందికి ఉద్యోగం కల్పిద్దామనే ఆలోచన చేయడం లేదన్నారు. దక్షిణ కొరియాలో 98 శాతం, అమెరికాలో 52 శాతం నైపుణ్యాభివృద్ధి వుంటే మన దేశంలో కేవలం రెండు శాతం మాత్రమే ఉందన్నారు. మన దేశంలో 15–29 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు 30 శాతం మంది ఉన్నారని, వారికి నైపుణ్యాలు లేకపోవడం వల్ల ఉద్యోగం లభించడం లేదని వివరించారు. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ వైస్ ఛైర్మన్ వి.వల్లీ కుమారి మాట్లాడుతూ నేటి యువతలో వేల కొద్ది ఆలోచనలు ఉన్నాయని వాటిలో సమాజానికి మేలు చేసే వాటికి మెరుగులు దిద్ది ఆచరణలో పెట్టాలన్నారు. ప్రభుత్వ సలహాదారు(ఎన్‌ఆర్‌టీ ఎఫైర్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్) డాక్టర్ వి.రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో ఇన్నోవేషన్ కన్నా ఇమిటేషన్ ఎక్కువైందన్నారు. సదస్సుకు సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. స్టార్టప్స్ స్విడ్ సంస్థ సీఈవో శీలం శ్రీకృష్ణ, కళాశాల డీన్ రాజేష్ సి.జంపాల, డైరెక్టర్ బాబూరావు, ప్రిన్సిపల్ రమేష్‌తో పాటుగా బీబీఏ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు సమర్పించిన పత్ర సమర్పణలతో ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

29 నుంచి కేఎల్‌యూలో అంతర్జాతీయ సదస్సు

గాంధీనగర్(విజయవాడ) : సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో కేఎల్ యూనివర్సిటీలో ఈనెల 29నుంచి 31వరకు మూడురోజుల పాటు ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలే హాస్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ , ఫోరం ఛైర్మన్ సోలమన్ డార్విన్ చెప్పారు. యూనివర్శిటీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేఎల్ యూనివర్శిటీ, యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియా సంయుక్త ఆధ్వర్యంలో ఫోరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఓపెన్ ఫోరం లక్ష్యాలను, సదస్సులో చర్చించనున్న అంశాలను వివరించారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే సాంకేతిక పరిజ్ఞానాన్ని డిజిటల్ రూపంలో అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. కేఎల్ యూనివర్శిటీ ఉపకులపతి డా. ఎల్ఎస్ఎస్ రెడ్డి మాట్లాడుతూ సదస్సులో గ్రామీణాభివృద్ధికి అవసరమైన 8 కీలక అంశాలను చర్చిస్తామన్నారు. ఫోరం చివరిరోజు 31న సీఎం చంద్రబాబు హాజరవుతారని తెలిపారు. అనంతరం ఫోరం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ టి ఉమామహేశ్వరరావు, ఎం కిషోర్‌బాబు, డీన్ శ్రీకాంత్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆరోగ్యకర జీవన విధానం అవశ్యం

రెడ్‌క్రాస్ సొసైటీ ఏపీ ఛైర్‌పర్సన్ రేచల్ ఛటర్జీ

లబ్బీపేట(విజయవాడ తూర్పు) : యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఏపీ ఛైర్‌పర్సన్ రేచల్ ఛటర్జీ అన్నారు. బెంజిసర్కిల్ సమీపంలోని మారీస్ స్టెల్లా కళాశాల రెడ్‌రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రేచల్ ఛటర్జీ మాట్లాడుతూ రాష్ట్రంలో 2015–16 సంవత్సర గణాంకాల ప్రకారం గుంటూరు జిల్లాలో అత్యధికంగా 3,781 హెచ్ఐవీ కేసులు నమోదు కాగా, తూర్పుగోదావరిజిల్లాలో 3,538, కృష్ణాజిల్లాలో 2693 కేసులు నమోదైనట్టు తెలిపారు. సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న డాక్టర్ జి.సమరం మాట్లాడుతూ మహిళలకు హెచ్ఐవీ సోకడం వలన సంభవించే పరిణామాలు, వ్యాధి తీవ్రత తదితర అంశాల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ రేఖ మాట్లాడుతూ యువర్ ఫ్యూచర్ ఈజ్ ది కీ స్టడీ డ్రగ్ ఫ్రీ అనే నినాదంతో విద్యార్థినులకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగించేందుకు, నివారణలో యువతను భాగస్వాములను చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ ఇళ్ల రవి, శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు దంత వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న రేచల్‌చటర్జీ, చిత్రంలో డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ సమరం తదితరులు

విద్యార్థినులకు ఉచిత దంత పరీక్షలు

శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. దంత వ్యాధులపై విద్యార్థినులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో రెడ్‌రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ నిత్యజీవప్రద, సభ్యులు సుప్రియ, గ్లోరి, రత్నకుమారి పాల్గొన్నారు.

మిక్కినేని కార్తీక్‌ను అభినందించిన కేంద్ర మంత్రి నడ్డా



మిక్కినేని కార్తీక్‌ను అభినందించి మాట్లాడుతున్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా

గుంటూరు ఎడ్యుకేషన్ : స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా నియమితులైన నగరానికి చెందిన మిక్కినేని కార్తీక్‌ను కేంద్ర వైద్యారోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా అభినందించారు. మంగళవారం గుంటూరు నగరంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన కేంద్ర మంత్రి జేపీ నడ్డాను అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో మిక్కినేని కార్తీక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్తీక్‌ను కళాశాల కరస్పాండెంట్ జూపూడి రంగరాజు కేంద్ర మంత్రి జేపీ నడ్డా, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌లకు పరిచయం చేశారు.

పాలు పితకడమూ ఓ కళే!

గుడ్లవల్లేరు (గుడివాడ) :

పాడి పశువులను పెంచడం, వాటి పాలు పితకడం ఓ కళేనని గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరు పశు వైద్యాధికారి డాక్టర్ జి.రామకృష్ణ అంటున్నారు. పాలు పితకటంలో వడుపుగా వ్యవహరించి మెలకువలు పాటించాలని సూచిస్తున్నారు. సమయ పాలన పాటించకుండా, సరైన మెలకువలు అనుసరించకపోతే పాల దిగుబడి తగ్గిపోవడంతోపాటు, పశువులకు పొదుగు వాపు వ్యాధి సంక్రమించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. పాలు తీయటం ప్రారంభించాక పది నిమిషాల్లో ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొంటున్నారు. పాలు పితికే పద్ధతులు ఆయన మాటల్లోనే..



పిడికిలితో పాలు పితుకుతున్న మహిళ

పిడికిలితో పాలు తీసే విధానం ఇలా..

- పిడికిలితో పాలు పితికే పద్ధతిలో రొమ్ము మొత్తాన్ని పిడికిలిలో బిగించాలి. మొదట రొమ్ముపై భాగంలో బొటన వేలు, చూపుడు వేలు ఒక వలయంగా ఏర్పరచి ఒత్తిడి పెంచాలి.
- అనంతరం మిగతా వేళ్లతో రొమ్మును ఒత్తినట్లయితే పాలు ధారలుగా వస్తాయి.
- ఈ విధంగా రెండు చేతులతో రెండు రొమ్ములను మళ్లీమళ్లీ నొక్కుతూ పాలు పితకవచ్చు.
- ఈ పద్ధతిలో పాలు పితకటం వల్ల పాడి పశువులు అసౌకర్యానికి గురి కావు.
- ఈ పద్ధతి తల్లి నుంచి దూడ పాలు తాగే విధానానికి దగ్గరగా ఉంటుంది.
- సన్నని రొమ్ములు ఉన్న పాడి పశువుల్లో ఈ విధానాన్ని బాగా పాటిస్తారు.
- ఈ ప్రక్రియతో రొమ్ములు సాగుతాయి.

రెండు వేళ్లతో..

- ఈ పద్ధతితో రెండు రొమ్ములను రెండు చేతులతో పొదుగు దగ్గర బొటన వేలు, చూపుడు వేలు మధ్య ఉంచి వేళ్లను కిందకు నొక్కుతూ పాలు పిండవచ్చు.

బొటనవేలుతో పితికితే పొదుగువాపు

- ఎక్కువ మంది రైతులు బొటనవేలుతో పాలు తీస్తుంటారు. ఈ విధానంలో రొమ్మును పిడికిలితో బిగించి బొటనవేలితో ఒత్తుతూనే వదులుతున్నట్లు చేస్తే పాల ధారలు వస్తాయి.
- ఈ పద్ధతిలో బొటనవేలితో రొమ్మును నొక్కటం వల్ల రొమ్ములోని సున్నితమైన కణజాలం దెబ్బ తిని రొమ్ములు వాచి, పొదుపు వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.



వివరిస్తున్న డాక్టర్ రామకృష్ణ

పాలు పితికే ముందు జాగ్రత్తలు ఇవీ..

- రైతులు పాడి పశువుల నుంచి పాలను అనేక విధాలుగా చేతితో పితికే విధానాన్నే అనుసరిస్తున్నారు.
- పాడి పశువు ఎడమ వైపు నుంచి పాలు పితకటం పరిపాటి.
- పాలు పితికే వ్యక్తి సౌలభ్యాన్ని బట్టే ఏ రొమ్ము నుంచి పాలను పిండాలనే అంశాన్ని ఎన్నుకోవాలి.
- ముందుగా పశువు పొదుగును శుభ్రమైన నీటితోనే కడిగి, తుడవాలి.
- ప్రతి రొమ్ము నుంచి కొన్ని పాల ధారలను పరీక్ష కప్పుల్లో వేర్వేరుగా తీయాలి.
- పితికి పాలలో ఏవైనా కుదువులు లేదా రక్తపు గడ్డలు లేవని నిర్ధారించుకోవాలి.
- పాలను పితికే ముందు ఇలా జాగ్రత్తలు తీసుకుంటే పొదుగు వాపు లక్షణాలను ముందుగానే గమనించి తగు చికిత్సను సంబంధిత పశువుకు అందించవచ్చు.
- ప్రాథమిక స్థాయిలోనే జబ్బును గుర్తించడం వల్ల పాల దిగుబడి తగ్గుముఖం పట్టకుండా పశువుకు వచ్చిన వ్యాధికి అధిక మందుల ఖర్చు లేకుండా రైతు ఆర్థికంగా నష్టపోకుండా బయట పడవచ్చు.

రాయితీపై కూరగాయల విత్తనాలు సిద్ధం



పంపిణీకి సిద్ధంగా ఉన్న కూరగాయ విత్తనాల ప్యాకెట్లు

కంకిపాడు (పెనమలూరు) : రాయితీపై కూరగాయ విత్తనాలను పంపిణీకి సిద్ధంగా ఉంచినట్లు కంకిపాడు మండల ఉద్యాన శాఖ అధికారి పి.శ్రీలక్ష్మి తెలిపారు. ఆమె మంగళవారం 'సాక్షి'తో మాట్లాడారు. 50 శాతం రాయితీపై పెరటిలో సాగుకు వినియోగించే కూరగాయ విత్తనాలను ఉద్యానశాఖ సిద్ధంగా ఉంచిందని పేర్కొన్నారు. రూ.100 విలువగల 13 రకాల కూరగాయ విత్తనాల ప్యాకెట్‌ను కేవలం రూ.50కే అందిస్తున్నామని వివరించారు. బెండ, వంగ, టమాటా, కాకర, ఆకుకూరలు, తీగజాతి కాయగూరల విత్తనాల మినీ కిట్లను అందుబాటులో అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. తొలి విడతలో అంగన్‌వాడీ కేంద్రాలకు న్యూట్రిషన్, కిచెన్ గార్డెన్ పేరుతో అందిస్తున్నామని తెలిపారు. కూరగాయ విత్తనాలను సద్వినియోగం చేసుకుని పెరట్లో అన్ని రకాల కూరగాయల మొక్కలు పెంచుకోవాలని సూచించారు.

డిగ్రీ, పీజీ అడ్మిషన్లకు రేపటి వరకు గడువు

నూజివీడు : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అన్ని డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్లకు ఈనెల 24వ తేదీ వరకు గడువు ఉందని స్థానిక ధర్మఅప్పారావు కళాశాలలోని యూనివర్సిటీ అధ్యయన కేంద్రం సమన్వయకర్త డి.దేవానందం మంగళవారం తెలిపారు. డిగ్రీలో బీఏ, బీకాం, బీఎస్సీ, పీజీలో ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంబీఏ, పలు డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులకు సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. డిగ్రీ, పీజీ కోర్సులకు 24వ తేదీ లోగా అపరాధ రుసుం లేకుండా ఫీజు చెల్లించి అడ్మిషన్ తీసుకోవచ్చని సూచించారు. మరిన్ని వివరాలకు 94929 78132, 73829 29686 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

కిలి మంజారో అధిరోహకుడు ఉపేంద్రకు సత్కారం



ఉపేంద్రను సత్కరిస్తున్న మంత్రి రవీంద్ర

మచిలీపట్నం టౌన్ : కిలి మంజారో పర్వాతాన్ని అధిరోహించిన అనంతపురం జిల్లా గుత్తి మండలం ఇసుకరాళ్లపల్లికి చెందిన డి.ఉపేంద్రను మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం మచిలీపట్నంలోని తన నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉపేంద్ర ఈ నెల 15వ తేదీన ఉదయం 8.20 గంటలకు దక్షిణ ఆఫ్రికాలోని కిలిమంజారోను అధిరోహించి భారత జాతీయ పతాకాన్ని ఎగురవేయడం తెలుగువారందరికీ గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఉపేంద్ర తన యాత్ర విశేషాలను మంత్రికి వివరించారు. అనంతరం ఉపేంద్రకు మంత్రి రవీంద్ర శాలువా కప్పి సత్కరించారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

చివరికి చేరని సాగునీరు

మచిలీపట్నం : శివారు రైతులను సాగునీటి కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. అడపా దడపా కురిసిన వర్షాలకు వరి నాట్లు పూర్తి చేసినా కాలువల ద్వారా సక్రమంగా నీరు అందక పైరు ఎండిపోతోంది. జిల్లాలో 5.87 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది వరిసాగు జరుగుతుందని అధికారిక అంచనా. ఇప్పటి వరకు 4.75 లక్షల ఎకరాల్లో వరినాట్లు పూర్తయ్యాయి. ఎగువ ప్రాంతంలోని భూముల్లో నాట్లు పూర్తయినా సకాలంలో వర్షం కురవకపోవటంతో పైరు ఎదుగుదల లోపిస్తోంది. నాట్లు పూర్తి చేసిన భూముల్లో ఎరువులు వేయాలన్నా రైతులు ముందు, వెనుక ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారిక లెక్కల ప్రకారం ఇంకా 1.12 లక్షల ఎకరాల్లో వరిసాగు చేపట్టలేదు. ఈ భూములన్నీ శివారు ప్రాంతంలోనే ఉండటంతో సాగునీరు అందక ఎప్పుడు నాట్లు పడతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

ఇంకా నీరు చేరని గ్రామాలు ఇవే..

బందరు మండలంలోని పెదపట్నం గ్రామానికి బంటుమిల్లి చానల్ ద్వారా ఇంత వరకు సాగునీరు చేరలేదు. దీంతో రైతులు నారుమడులు పోసుకోలేదు. చిన్నాపురం, తుమ్మలచెరువు, వాడపాలెం, పెదయాదర, కేపీటీపాలెం, కమ్మవారిచెరువు తదితర గ్రామాలకు 9వ నంబరు ప్రధాన కాలువ ద్వారా సాగునీరు అంతంత మాత్రంగానే అందుతోంది. 9/4వ నంబరు కాలువను పూడ్చి వేయటంతో సింహాచలం, ఎన్.గొల్లపాలెం గ్రామాలకు సాగునీరు అందని పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై స్థానిక రైతులు సోమవారం మీకోసంలో దరఖాస్తు అందజేశారు. రామరాజుపాలెం కాలువ ద్వారా తాళ్లపాలెం, కానూరు, జొన్నలవారిపాలెం, నందమూరు, జింజేరు, బల్లిపర్రు తదితర గ్రామాలకు ఇంకా నీరు చేరలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు 15 ఎకరాల్లో బయట నుంచి నారు కొనుగోలు చేసి నాట్లు పూర్తి చేసినా నీరు లేక ఈ పైరు ఎండిపోతోంది. కోడూరు మండలం ఊటగుండం, హంసలదీవి, ఉల్లిపాలెం, సాలెంపాలెం తదితర గ్రామాలకు ఇంకా నీరు చేరలేదు. ఈ గ్రామాల పరిధిలో 6వేల ఎకరాలకు పైగా భూమి సాగు జరగాల్సి ఉంది. సాగునీరు అందుబాటులో లేకపోవటంతో వరినారుమడులు సైతం పోసుకోలేని పరిస్థితి నెలకొంది. కృత్తివెన్ను మండల లక్ష్మీపురం లాకుల వద్ద 4 అడుగుల మేర నీటి మట్టం ఉంది. కొన్ని రోజులుగా 2.5 అడుగుల మించి నీటి మట్టం పెరగడం లేదు. రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించటంతో అన్నదాతలు ఆశగా ఆకాశం వైపు చూస్తున్నారు.



తాళ్లపాలెం వద్ద రామరాజుపాలెం కాలువ పరిస్థితిని జేసీ-2 మార్కండేయులుకు వివరిస్తున్న రైతులు (ఫైల్)

నీరందకపోతే పంపులు ఏర్పాటుచేసుకోవడమే

ఇరిగేషన్ శాఖ ఎస్ఈ శ్రీనివాసరావు

కంకిపాడు(పెనమలూరు) : ఎగువ పొలాలకు సాగునీరు అందకపోతే పంపులు ఏర్పాటుచేసుకుని సాగు చేసుకోవాలని ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు అన్నారు. కంకిపాడు మండలం, కోమటిగుంట రెగ్యులేటర్‌ను అధికారుల బృందం మంగళవారం పరిశీలించింది. నీటి పంపిణీపై రైతులతో మాట్లాడారు. తెన్నేరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు ఎం.గాంధీ మాట్లాడుతూ కోమటిగుంట రెగ్యులేటర్ వద్ద ఆరు అడుగులనీటి మట్టం నిర్వహించకపోవటం వల్ల ఎగువన ఉన్న 17 గ్రామాల్లో పొలాలకు నీరు సరిగా అందటం లేదని, రైతులకు సమాధానం చెప్పలేకపోతున్నామని వివరించారు. ఆరు అడుగుల నీటి మట్టం ఉండేలా చూడాలని కోరారు. దీనిపై ఎస్ఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎగువ రిజర్వాయర్లలో నీటి లభ్యత లేకపోవటంతో సమృద్ధిగా దిగువకు నీటిని విడుదల చేయటం, రెగ్యులేటర్ల వద్ద నీటి మట్టం స్థిరీకరించటం చేయలేకపోతున్నామని తెలిపారు. సెప్టెంబర్ 15 వరకు సమస్య ఉంటుందన్నారు. రైతులు పంపులు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో నీటిని స్థిరీకరించడం సాధ్యం కాదన్నారు. సాగునీరు అవసరమైన రైతులు పంపులు (లిఫ్ట్) ఏర్పాటుచేసుకోవాలని, ఇందుకు నీరు చెట్టు కింద అంచనాలకు అనుగుణంగా శాఖా పరమైన కేటాయింపులు చేస్తామని వివరించారు. పరిశీలో తూర్పు కృష్ణా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, ఇరిగేషన్ ఈఈ మోహన్‌రావు, డీఈ బాబు, ఏఈ నారాయణరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.



రెగ్యులేటర్ వద్ద ఆరు అడుగుల నీటి మట్టం ఉంచాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కోరుతున్న రైతులు


■ చెట్టుకు నమస్కరిస్తున్న స్థానిక వ్యాపారులు


■ కూల్చివేసిన భారీ వృక్షం

తెగిన బంధం

గుడ్లవల్లేరు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న రావి వృక్షంతో గ్రామస్తులకు సుమారు 120 ఏళ్ల అనుబంధం ఉంది. ఆ చెట్టు నీడలో స్థానికులు కబుర్లతో కాలక్షేపం చేసేవారు. కష్టసుఖాలు పంచుకునేవారు. బాటసారులు సేదతీరేవారు. చిరు వ్యాపారులకు ఆసరాగా ఉండేది. ఇలా ప్రతి ఒక్కరితో అను బంధాన్ని పెనవేసుకున్న ఈ భారీ వృక్షాన్ని రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మంగళవారం నరికివేశారు. తమ చిన్న వయసులో ఈ భారీ వృక్షం నీడకు చేరామని, దానితోపాటు తామూ పెరిగామని చిరువ్యాపారులు ఆవేదన చెందారు. చివరిసారిగా ఆ వృక్షానికి నమస్కరించి, పూజలు నిర్వహించి తమ అనుబంధాన్ని చాటుకున్నారు.

– గుడ్లవల్లేరు (గుడివాడ)

బేస్‌బాల్ టోర్నీ నోడల్ ఆఫీసర్‌గా సుబ్బారావు

విజయవాడ స్పోర్ట్స్ : మచిలీపట్నంలో సెప్టెంబరు 25 నుంచి 30వ తేదీ వరకు జరిగే 26వ జాతీయ సబ్ జూనియర్ బేస్‌బాల్ చాంపియన్ షిప్‌కు నోడల్ ఆఫీసర్‌గా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) అథ్లెటిక్స్ కోచ్ కేవీ సుబ్బారావును భారత క్రీడామంత్రిత్వ శాఖ నియమించింది. ఈ మేరకు ఆయన మంగళవారం మచిలీపట్నం వెళ్లి పోటీలు నిర్వహించే మైదానాలను పరిశీలించారు. వసతుల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన ఇందుకు సంబంధించిన నివేదికను సాయ్‌కు ఈ నెల 25వ తేదీలోగా అందజేయాల్సి ఉంది. ఈ చాంపియన్‌షిప్‌కు కార్యనిర్వాహక కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్రను సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలిసి ఏర్పాట్లపై చర్చించారు. క్రీడా మైదానాలను సందర్శించిన వారిలో బేస్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దారం నవీన్‌కుమార్, జిల్లా అసోసియేషన్ చైర్మన్ కుర్రా నరేంద్ర, సభ్యుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి వడ్డెర విమోచన వారోత్సవాలు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం) : ఈ నెల 27వ తేదీ నుంచి వడ్డెర విమోచన వారోత్సవాలు నిర్వహించనున్నట్లు వడ్డెర యువసేన జిల్లా అధ్యక్షుడు వేముల నందనరావు తెలిపారు. కొండపల్లి ఖిల్లాపై వడ్డెర యువసేన జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్ర పోరాటంలో పాల్గొన్నందుకు వడ్డెరలతోపాటు దేశవ్యాప్తంగా 200 కులాలను బ్రిటీష్ వారు 'క్రిమినల్ ట్రైబ్స్' అనే చట్టం ద్వారా నిర్బంధించి చిత్రహింసలకు గురిచేశారని తెలిపారు. అనంతరం భారత ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దుచేయడంతో ప్రజలకు విముక్తి లభించిందన్నారు. ఆ సంఘటనల నేపథ్యంలో వడ్డెర విమోచన వారోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం వడ్డెర యువసేన జిల్లా అధికార ప్రతినిధిగా వేముల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా రవీంద్రబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా గుంజి నాగరాజును నియమించి నియామక పత్రాలు అందజేశారు. వడ్డెర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, కుంచం బాలకృష్ణ పాల్గొన్నారు.

'సాక్షి' ఆధ్వర్యంలో భీమవరంలో క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక



భీమవరం: క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3వ తేదీన భీమవరంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి, A.S.R. నగర్, భీమవరంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవడం సులభతరం చేయడానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వేదికలో పాల్గొనాలనుకునే తల్లిదండ్రులు ఆగస్టు 29వ తేదీలోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫొటోతోపాటు రూ. 1300/-లు చెల్లించి నమోదు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి వధూవరుల ఫొటో, వివరాలతో ఉన్న CD అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబరు: 9010203717.

27న బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్ : జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఈ నెల 27న కలిదిండి జెడ్పీ హైస్కూల్‌లో జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల బాల్‌బ్యాడ్మింటన్ జట్ల ఎంపికకు సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తారు. ఆసక్తిగల 16 ఏళ్లలోపు బాలబాలికలు 27వ తేదీ ఉదయం 8గంటలకు కలిదిండి జెడ్పీ హైస్కూల్‌లో హాజరుకావాలని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వైవీబీవీ ప్రసాద్ తెలిపారు. ఆధార్‌కార్డు, వయసు ధ్రువీకరణపత్రంతో రావాలని, ముందుగా 8519837709 నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన జట్లు గుంటూరు జిల్లాలో జరిగే అంతర్ జిల్లా సబ్ జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ టోర్నీలో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తాయని వివరించారు.



సెల్ తడిస్తే ఫికర్ వద్దు.. జాగ్రత్తలు అద్దు!

పాత గుంటూరు : నిత్య జీవితంలో మానవుడికి మొబైల్ ఫోన్ లేందే కాలంగడవని పరిస్థితి కొనసాగుతోంది. నేటి ఆధునిక సమాజంలో మనిషి భోజనం చేయకుండా ఉండవచ్చేమో కానీ.. మొబైల్ ఫోన్ లేకుండా ఉండలేకపోతున్నాడంటే అతిశయోక్తి కాదు. బయటకు వెళ్లిన సమయంలో వర్షం వస్తే మన వెంట ఉండే మొబైల్ ఫోన్ తడిసి పాడైపోయే అవకాశం ఉంటుంది. వర్షంలో బయటకు వెళ్లే వారు మొబైల్ ఫోన్ విషయంలో తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పొరబాటున మొబైల్ ఫోన్ తడిస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. స్మార్ట్ ఫోన్‌ను ఎలా శుభ్రం చేసుకోవాలి.. తదితర ప్రశ్నలకు నిపుణుల సూచనలు తెలుసుకుందాం.

రక్షణ కవచాల ఏర్పాటు తప్పనిసరి

వర్షాకాలం బయటకు వెళ్లే సమయంలో వర్షానికి మొబైల్ తడవకుండా ఉండేందుకు ఫోన్‌కు రక్షణ కవచాలను (సెల్ కవర్స్)ను ఏర్పాటు చేసుకోవాలి. వర్షంలో బయలుదేరాల్సి వస్తే సెల్ స్విచ్ ఆఫ్ చేయడం ఉత్తమం. వర్షంలో తడిస్తే సెల్ ఫోన్‌ను ఆన్ చేయకుండా చార్జింగ్ పెట్టరాదు.

పనితీరు చెక్ చేసుకోవాలి

- వర్షానికి మొబైల్ ఫోను తడిచినట్లు భావిస్తే మీ డివైజ్ పనితీరు ఎలా ఉందో ముందుగా తెలుసుకోవాలి. ఈ సమయంలో కీ ప్యాడ్ ఉన్న మొబైల్ అయితే బటన్లను ఎక్కువగా ప్రెస్ చేయరాదు. అనంతరం మొబైల్ ఫోన్ నుంచి బ్యాటరీని వేరుచేయండి. ఇలా చేయడం వల్ల షార్ట్ సర్క్యూట్ బెడద తగ్గుతుంది.
- కీప్యాడ్ ప్యానల్‌ను వేరుచేయడం. ఫోన్‌లోని సిమ్, మెమరీ కార్డును వేడి చేసి పొడి టవల్ తీసుకుని తడి ఉన్న ప్రదేశాన్ని డ్రై చేయాలి.
- తడి అయిన ప్రదేశం ఆరిన అనంతరం ఫోన్‌ను 24 గంటల పాటు బిగుతైన ఎయిర్ కంటైనర్‌లో ఉంచాలి. ఫోన్ పూర్తిగా ఆరినట్లు అనిపిస్తే బ్యాటరీని జత చేసి స్విచ్ ఆన్ చేయాలి.

స్మార్ట్ ఫోన్ విషయంలో..

- స్మార్ట్ ఫోన్ స్క్రీన్‌పై తడి కనిపిస్తే ముందుగా సెల్ స్విచ్ ఆఫ్ చేయాలి.
- బ్యాటరీ, మెమరీ కార్డు, సిమ్ కార్డులను వేరు చేయాలి.
- మొదట బ్యాటరీని ఆరబెట్టాలి.
- కంప్యూటర్, టీవీలకు సమీపంలో తడిచిన సెల్‌ఫోన్‌ను ఉంచరాదు.
- స్పీకర్లు, రిసీవర్లలో నీరు వెళ్లే అవకాశం ఉంటుంది.
- వీటిలో తడి పూర్తిగా ఆరిన అనంతరమే బ్యాటరీని జత చేయాలి.
- వర్షంలో సెల్ ఫోన్‌తో ప్రయాణిస్తుంటే ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం ఉత్తమం.
- ఫోన్ కవర్లు మార్కెట్‌లో రూ.10 నుంచి రూ.200 వరకు లభిస్తున్నాయి.

టచ్ స్క్రీన్ విషయంలో అప్రమత్తత అవసరం

- స్మార్ట్ ఫోన్, టాబ్లెట్ పీసీలను ఉపయోగించే వారు తరచూ స్క్రీన్ క్లీనింగ్ విషయంలో అప్రమత్తత పాటించాల్సి ఉంది. లేకుంటే టచ్ స్క్రీన్ మన్నిక కోల్పోయే అవకాశం ఉంది.
- స్క్రీన్‌ను శుభ్రం చేసేందుకు డిస్టిల్డ్ వాటర్ లేదా వైట్ వెనిగర్‌ను ఉపయోగించాలి. లేనిపక్షంలో క్లీనింగ్ కిట్‌తో వచ్చిన సొల్యూషన్‌తో క్లీన్ చేయవచ్చు.
- స్క్రీన్‌ను శుభ్రం చేసేందుకు కఠిన రసాయనాలు, ఆల్కహాల్ ఆధారిత పదార్థాలను వినియోగించరాదు.
- శుభ్రం చేసేందుకు మైక్రోఫైబర్ క్లాత్‌ను మాత్రమే వాడితే మంచిది. ఇవి మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.
- స్క్రీన్ క్లీనింగ్‌కు గరుకు బట్టలు, పేపర్ టవల్స్, టిష్యూ పేపర్స్ వంటి వాటిని ఉపయోగించకండి. చేతులతో స్క్రీన్‌పై బలంగా రాపిడి చేయరాదు. వీటిని ఉపయోగించినట్లయితే స్క్రీన్‌పై గీతలు పడే అవకాశం ఉంది.



వేదం.. అణువణువున నాదం!

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ శైవక్షేత్రంగా భాసిల్లుతున్న కోటప్పకొండ వేదఘోషతో ప్రతిధ్వనిస్తోంది. చతుర్వేదాలు అభ్యసించే విద్యార్థులతో కోటయ్య సన్నిధి కళకళలాడుతోంది. వేదాలతో పాటు పలు రకాల సూక్తాలు, ధర్మశాస్త్రాలను ఇక్కడ బోధిస్తున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు ఇక్కడ లయబద్ధంగా ఉచ్ఛరించే వేద మంత్రాలతో ఈ ప్రాంతం పులకిస్తోంది. బ్రహ్మాది దేవతలకు మంత్రోపదేశం చేసిన మేధోదక్షిణామూర్తి కొలువైన కోటప్పకొండ వేద ప్రతిధ్వనితో దేదీప్యమానంగా వెలుగొందుతోంది.


కోటప్పకొండలో వేద పాఠశాల భవనం

- నిర్మలయా ప్రశాంతాయ దక్షిణమూర్తయే నమః
- వేద ఘోషతో ప్రతిధ్వనిస్తున్న కోటప్పకొండ
- టీటీడీ ఆధ్వర్యంలో వేద పాఠశాల నిర్వహణ
- స్మార్త, ఆగమ విద్యాబోధన

నరసరావుపేట రూరల్ : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కోటప్పకొండ దిగువభాగంలో వేదపాఠశాలను నిర్వహిస్తున్నారు. మూడేళ్ల క్రితం కోటప్పకొండలో కొలువై ఉన్న త్రికోటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలోనే పాఠశాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఏడాది కొండ దిగువన పక్కా భవనాల నిర్మాణం పూర్తిచేయడంతో అందులో వేదపాఠశాల సాగుతోంది. 16 మంది విద్యార్థులతో ప్రారంభమైన వేదపాఠశాల నేడు 60 మంది విద్యార్థులతో అలరారుతోంది.

నాలుగు విభాగాల్లో వేద విద్య..

వేద పాఠశాలలో నాలుగు విభాగాల్లో విద్యార్థులకు వేదాలను బోధిస్తున్నారు. కృష్ణయజుర్వేదం, యజుర్వేదస్మార్తం, శైవాగమం, సంస్కృతంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. వేద విద్యను వ్యాప్తిచేయడంలో భాగంగా టీటీడీ ఆధ్వర్యంలో రాష్ట్ర నలుమూలలా వేద విద్యాలయాలు ఏర్పాటు చేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తి ఉన్న అభ్యర్థులు వేద విద్యకు అర్హులుగా నిర్ణయించి అందుకు తగిన ఏర్పాటు చేశారు. ఆయా విభాగాల్లో శిక్షణ పొందిన ధర్మవీరులు దేశ నలుమూలల ఆధ్యాత్మికత వ్యాప్తికి కృషి చేస్తారు. ఆలయ ప్రతిష్టలు, దైవపూజలు, శాంతి కల్యాణాలకు సంబంధించి శైవాగమాన్ని బోధిస్తారు. మనిషి పుట్టుక మొదలుకొని గిట్టిన అనంతరం నిర్వహించే క్రతువులను స్మార్తంలో చెబుతారు.


వేదాలు వల్లెవేస్తున్న చిన్నారులు

విద్యార్థులకు సకల సౌకర్యాలు..

వేదపాఠశాలలో చేరిన విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు అవసరమైన వేద విద్యతో పాటు విద్యానంతరం ఆర్థిక సహకారాన్ని కూడా టీటీడీ అందిస్తోంది. సంస్కృతంలో విద్యాబోధన కొనసాగుతుంది. 12 ఏళ్ల వేద అధ్యయనం పూర్తిచేసిన విద్యార్థులకు సలక్షణ ఘనాపాటి, 8 ఏళ్ల స్మార్తం పూర్తిచేసిన వారికి స్మార్త భట్టారక, ఆగమమం పూర్తిచేసిన వారికి ఆగమ భట్టారక సర్టిఫికెట్లను అందిస్తారు. వీటితో పాటు వీరి జీవనానికి అవసరమైన ఆర్థిక సహకారం అందుతుంది. 12 ఏళ్ల కోర్సులో చేరిన విద్యార్థులకు రూ.3 లక్షలు, 8 ఏళ్ల కోర్సులో చేరిన వారికి రూ.లక్ష ఆయా విద్యార్థుల పేరు మీదగా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తారు. కోర్సు పూర్తయిన అనంతరం సర్టిఫికెట్లతో పాటు వడ్డీతో కలిపి నగదును అందిస్తారు.


పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు

సంప్రదాయాలకు విస్తృత ప్రచారం

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన యోగ విద్యను వేద విద్యతో మిళితం చేసి ఇక్కడ అందిస్తున్నారు. ఉదయాన్నే బ్రహ్మ ముహూర్తాన నిద్రలేచిన విద్యార్థులు 6 నుంచి 7 గంటల వరకు యోగాసనాలు అభ్యసిస్తారు. ప్రాణాయామం, ఓం కారం, శాంతి మంత్రాలను పఠించి యోగ విద్యను పూర్తిచేస్తారు. అనంతరం తమ దైనందిక కార్యక్రమాలను నిర్వహించుకుని వేద విద్యకు ఉపక్రమిస్తారు.

వేద పఠనం రక్షణ కవచం



కోటప్పకొండ శైవక్షేత్రంలో వేద పఠనం చేయడం ద్వారా మంచి ఫలితాలు లభిస్తాయి. వేద పఠనం ద్వారా ఉద్భవించే శక్తి తరంగాల వల్ల కోటప్పకొండ పరిసర ప్రాంతాలు స్వామి వారి రక్షణ వలయంలో ఉన్నట్టుగా భావించవచ్చు. వేద పఠనం వల్ల సకల శుభాలు వనగూరుతాయి.

– కృష్ణవాసుకి శ్రీకాంత్, సంస్కృత అధ్యాపకుడు

స్వామి వారి చెంత వేద పఠనం అద్భుతం



వేదాలకు మూలమైన మేధోదక్షిణామూర్తి సన్నిధిలో వేద పఠనం చేయడం పూర్వ జన్మ సుకృతం. భగవంతుడు మంత్రం ఆధీనంలో ఉంటాడు. అటువంటి మంత్రంలో ఉన్న శక్తి స్వామి వారి సన్నిధిలో వేద పఠనం వల్ల ద్విగుణీకృతమవుతుంది. కొండపైన స్వామి వారు కొండ కింద, స్వామి పాదాల చెంత వేద పఠనం అద్భుతం.

– చంద్రశేఖర ఘనాపాటి, అధ్యాపకుడు



వేద పఠనం చేస్తున్న విద్యార్థులు

- రైతు బజార్ల ద్వారా అమలు
- ఐదు కేజీలు కనీసం ఆర్డర్ ఇస్తే కూరగాయలు ఇంటికే
- ఈవారంలో మున్సిపాల్టీల్లో అమలుకు శ్రీకారం
- యాప్‌పై విస్తృత ప్రచారానికి రంగం సిద్ధం

కూర్చున్న చోటికే కూరగాయలు!



ఆన్‌లైన్ విధానం ద్వారా కూరగాయల సరఫరాకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే విజయవాడలోని రెండు రైతు బజార్లలో ఈ విధానం అమలు చేస్తుండగా ఈ వారంలో జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల పరిధిలోని రైతు బజార్లలో అమలుకు రంగం సిద్ధం చేస్తోంది. ఉద్యోగులు, వృద్ధులు మార్కెట్‌కు వచ్చి కూరగాయలు తీసుకెళ్లలేని వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

గుడివాడ : యాప్‌లో ఆర్డర్ చేస్తే నేరుగా రైతుబజారు నుంచి ఇంటికి కూరగాయలు తీసుకొచ్చే విధానం అందుబాటులోకి వచ్చింది. విజయవాడ నగరంలో రెండు రైతుబజార్లలో అమలు చేసిన ఈ విధానం కొద్దిరోజుల్లో మున్సిపాల్టీల్లోని రైతు బజార్లలో అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో 22 రైతుబజార్లు ఉన్నాయి. ఆన్‌లైన్ కూరగాయల సరఫరా విధానం ప్రస్తుతం విజయవాడలోని కేదారేశ్వరపేట, సింగ్ నగర్ రైతు బజార్లలో అమలు చేస్తున్నారు. ఈ వారంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ కేంద్రాల్లో ఉన్న రైతు బజార్లలో ఆన్‌లైన్ కూరగాయల విధానం అమలు పరచాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఇందులో భాగంగానే ఆన్‌లైన్ విధానం, మొబైల్ యాప్‌పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.

యాప్ ద్వారానే అన్నీ..

వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఈ రైతుబజార్ కృష్ణా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అందులో అడిగే వివరాలు నింపి ఏఏ కూరగాయలు కావాలి అనే దాన్ని నింపి ఆర్డర్ ఇస్తే మనం కోరుకున్న నాణ్యమైన కూరగాయలు ఇంటి తలుపు తడతాయని చెబుతున్నారు.

ఐదు కేజీల కూరగాయలు కనీసం ఆర్డర్‌గా..

యాప్ ద్వారా కూరగాయలు బుక్ చేసుకోవాల్సిన వారు కనీసం ఐదు కేజీల కూరగాయలు ఆర్డర్ ఇవ్వాల్సి ఉంది. అంతకన్నా తక్కువ ఆర్డర్‌కు డెలివరీ ఉండదు. ప్రతి రోజు ఉదయం 10 నుంచి 12 గంటలలోపు ఆర్డర్ ఇవ్వాలి. వచ్చిన ఆర్డర్‌ను అదే రోజు సాయంత్రం 4 నుంచి 6 గంటలలోపు ఇంటికి డెలివరీ ఇస్తారు.

కేజీకి రూ.5 అదనం

ఇంటికి డెలివరీ ఇవ్వటానికి కేజీకి రూ.5 అదనంగా తీసుకుంటారు. రైతు బజారు బోర్డు ధరకన్నా ప్రతి కూరగాయల రకానికి ఐదు రూపాయలు డెలివరీ చేసినందుకు పొందుతారు. ఇందుకోసం ప్రతి రైతు బజారులో ఇద్దరు డెలివరీ బాయిస్, ప్యాకింగ్ కోసం ఇద్దరిని నియమిస్తారు.

సేవే మార్గం.. 'శ్రీసమాజ' ధ్యేయం

ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు.. అండగా మేమున్నామని నిలుస్తున్నారు. కొందరు లారీ డ్రైవర్లు సంఘటితంగా సేవా మార్గంలో సాగిపోతూ సమాజ సేవలో తరిస్తున్నారు. కష్టాల్లో ఉన్నవారికి శ్రీసమాజ సేవా సంఘం అన్నలా ఆదరిస్తోంది. తమవంతు సాయం చేస్తోంది.

మండవల్లి (కైకలూరు) : లారీ డ్రైవర్లు సంఘటితంగా ఏర్పడి సేవలో సాగిపోతున్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన దేవగళ్ల సత్యనారాయణ కష్టాల్లో ఉన్న ఆర్తులకు సాయం చేయడం అలవాటుగా మార్చుకున్నాడు. దీంతో ఐదేళ్ల క్రితం శ్రీసమాజ సేవా సంఘం అనే సంస్థను ఏర్పాటు చేశారు. దీని ద్వారా బ్లడ్ బాటిళ్ల సరఫరా, నడవలేని వారికి వాకర్స్, దివ్యాంగులకు వీల్‌చైర్స్, అగ్ని ప్రమాద బాధితులకు వంట పాత్రలు, దుస్తుల పంపిణీ, చలికాలంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. అతను చేస్తున్న సేవా దృక్పథానికి ఆకర్షితులై పలువురు ఈ మార్గంలోకి వచ్చారు. అమలాపురానికి చెందిన గొవ్వాల గోపి, రాజమండ్రికి చెందిన గరగ శ్రీను, పాలకొల్లుకు చెందిన గూడవల్లి గంగయ్య, పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురానికి చెందిన వేముల కిరణ్‌కుమార్, రాజమండ్రికి చెందిన కడియం మధు స్పందించి శ్రీసమాజ సేవా సంఘంలో చేరారు.


రాజమండ్రిలో వాకర్ వితరణగా ఇస్తున్న శ్రీసమాజ సభ్యులు (ఫైల్)

దీంతో అప్పటి నుంచి ఎవరికైనా ఏదైనా సమస్య వచ్చినా ఈ సంఘం అక్కడికి చేరి వీలైనంత సాయం అందిస్తున్నారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారు 81066 53638 అనే నంబరుకు ఫోన్ చేస్తే ఉచితంగా రక్తం అందిస్తామని సంస్థ కన్వీనర్ సత్యనారాయణ తెలిపారు.